ప్రభాత
# ఉదయం
తెలుగు దినపత్రిక

రిపోర్టర్లు కావలెను
అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభాత ఉదయం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ వ్యాప్తంగా
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారీగా
రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి
ఫోన్: 93910 89608

సంపుటి: 3 | సంచిక: 62 | పేజీలు: 6 | వెల: రూ.3/- | శనివారం 14 జూన్ 2025 | ఎడిటర్: ఎం.దామోదర్ రెడ్డి

# విమాన ప్రమాద స్థలాన్ని సందర్శించిన ప్రధాని మోడీ

విమానాశ్రయంలో అధికారులతో సమీక్ష

ప్రధాని వెంట సీఎం భూపేంద్ర పటేల్, రామ్మోహన్ నాయుడు

ఆసుపత్రిలో క్షతగాత్రులకు పరామర్శ



అహ్మదాబాద్ జూన్ 13 (ప్రభాత ఉదయం)

అహ్మదాబాద్ నుంచి లండన్‌కు బయలుదేరిన ఎయిరిండియా విమానం గురువారం ఘోర ప్రమాదాని కి గురైన ప్రాంతాన్ని ప్రధాని మోడీ పరిశీలించారు. ప్రమాద ఘటనలో మొత్తం 265 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ ప్రమాదంపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ప్రధానమంత్రి నరేంద్రమోదీ శుక్రవారం అహ్మదాబాద్ చేరుకున్నారు. ఘటనా స్థలానికి వెళ్లి అక్కడి పరిస్థితిని పరిశీలించారు. ప్రమాద వివరాలను అధికారుల నుంచి అడిగి తెలుసుకున్నారు. ప్రమాదస్థలి లో కేంద్రమంత్రి రామ్మోమన్ నాయుడు, గుజరాత్ సిఎం భూపేందర్ పటేల్ కూడా ఉ న్నారు. అక్క వీరంతా కలియతిరిగి ప్రమాద తీరును పరిశీలించారు. విమానం కుప్పకూలిన ఆనవాళ్లను మోడీ నిశితంగా పరిశీలించారు. ఘటనాస్థలాన్ని పరిశీలించిన తర్వాత మోదీ అహ్మదాబాద్ ఎయిర్‌పోర్టులో ప్రమాదంపై ..మిగతా 2లో



విజయ్ రూపానీ కుటుంబానికి
## మోడీ పరామర్శ

విజయ్ మన మధ్యలో లేరన్న నిజాన్ని జీర్ణించుకోలేను

పాలనలో తనద్కెన ముద్ర

అహ్మదాబాద్ జూన్ 13 (ప్రభాత ఉదయం)

ప్రధాని నరేంద్రమోదీ గుజరాత్ మాజీ సీఎం విజయ్‌భాయ్ రూపానీ కుటుంబాన్ని కలిసి పరామర్శించారు. గురువారం జరిగిన ఘోర విమాన ప్రమాదంలో అసువులు బాసిన వాళ్లలో విజయ్ రూపానీ కూడా ఉన్న సంగతి తెలిసిందే. ప్రమాదం నేపథ్యంలో ..మిగతా 2లో



నేను విమానం నుండి
## దూకలేదు

సీటు విరిగి ఎగిరి పడడంతో బతికి పోయాను

విమానం కింద పడగానే చనిపోయానని అనుకున్నా


ఎలా బతికానో ఆశ్చర్యంగా ఉంది

భారత సంతతికి చెందిన బ్రిటిష్ పౌరుడు రమేశ్ విశ్వాస్ వెల్లడి

ఆసుపత్రిలో రమేశ్‌ను పరామర్శించిన ప్రధాని మోడీ

అహ్మదాబాద్ జూన్13 (ప్రభాత ఉదయం)

అహ్మదాబాద్‌లో చోటుచేసుకున్న ఎయిర్ ఇండియా విమాన ప్రమాదం యావద్దేశాన్ని విషాదంలో ముంచెత్తింది. టేకాఫ్ అయిన కొద్ది నిమిషాలపై ఏఐ-171 విమానం కుప్పకూలడంతో 241 మంది ప్రాణాలు కోల్పోయారు. జరిగిందేమిటో తెలుసుకునే లోపు అందరి ప్రాణాలు అనంత వాయువుల్లో కలిసి పోయాయి. అయితే ఒక్కరు మాత్రం ఈ ప్రమాదం నుంచి ప్రాణాలతో బయపడి మృత్యుంజ యుడుగా నిలిచారు. ఆ భయానక అనుభవాన్ని మీడియాతో పంచుకున్నారు. విమానం ..మిగతా 2లో



మళ్లీ పెరుగుతున్న
## కరోనా భయం


ఆరోగ్య కేంద్రాల్లో ఆర్టీపీసీఆర్ పరీక్షలకు సిద్ధం

గాంధీ, ఫీవర్ ఆసుపత్రులలో అందుబాటులోకి కరోనా పరీక్షల సేవలు

వృద్ధులు మాత్రం జాగ్రత్తగా ఉండాలని సూచిస్తున్న వైద్యులు

బూస్టర్ డోసు అవసరమైతేనే నిర్ధారించుకోవాలంటున్న నిపుణులు

2



ఆర్థిక పరిస్థితి ఎలా ఉన్నా
## రైతుభరోసా ఆగదు

రైతులు రసాయన ఎరువుల వాడకం తగ్గించాలి

కులగణన చేసి దేశానికి ఆదర్శంగా నిలిచిన రేవంత్ రెడ్డి

స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటుతుంది

ఖమ్మం పర్యటనలో మంత్రి తుమ్మల నాగేశ్వర రావు

ఖమ్మం, జూన్ 13 (ప్రభాత ఉదయం)

ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగానే ఉన్నా రైతు భరోసా విషయంలో వెనుకడుగు వేయబోమని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పష్టం చేశారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు చేరేలా కాంగ్రెస్ కార్యకర్తలు ప్రచారం చేయాలని కోరారు. స్థానిక సంస్థల ఎన్నికలపై మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కీలక వ్యాఖ్యలు చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక స్థానాల్లో గెలిచి కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయాలని ధీమా వ్యక్తం చేశారు. శుక్రవారం రఘునాథపాలెం ..మిగతా 3లో

## పాఠశాలల్లో విద్యా ప్రమాణాల పెంపే లక్ష్యం



హెచ్‌ఎండీఏ, మున్సిపల్ లేఅవుట్లలో పాఠశాలలు ఏర్పాటు

విద్యార్థులకు నైపుణ్యాభివృద్ధి కల్పించేలా బోధన

అందుకు అనుగుణంగా విద్యా వ్యవస్థలో మార్పులు

అధికారులతో ఉన్నతస్థాయి సమీక్షలో సిఎం రేవంత్

హైదరాబాద్, జూన్ 13 (ప్రభాత ఉదయం)

:ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాల పెంపే తమ లక్ష్యమని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. శుక్రవారం విద్యాశాఖపై సమీక్ష నిర్వహించిన సీఎం రేవంత్.. ప్రతీ విద్యార్థికి నాణ్యమైన అందించాలనే లక్ష్యంతో పనిచేస్తున్నామన్నారు. ఇందుకు అవసరమైన మౌలిక వసతులు, ఉ పాధ్యాయులకు శిక్షణ, ఇతర సదుపాయాల కల్పనకు ఎంత వ్యయమైనా వెనుకాడేది లేదని సీఎం స్పష్టం చేశారు. రాష్ట్రంలో 20 మంది కన్నా ఎక్కువ పిల్లలున్న గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఈ ఏడాది కొత్తగా 571 పాఠశాలలు ప్రారంభిస్తున్నామని సీఎం తెలిపారు. విద్యార్థులకు భాషా పరిజ్ఞానంతో పాటు- నైపుణ్యాల పెంపునకు వీలుగా విద్యా వ్యవస్థను మార్పు చేయాలని సీఎం రేవంత్ సూచించారు. హైస్కూల్ స్థాయి నుంచే విద్యార్థులకు నైపుణ్యాభివృద్ధి కల్పిస్తే భవిష్యత్‌లో వారు తమకు ఇష్టమైన రంగంలో రాణించే అవకాశం ఉంటుందని అభిప్రాయపడ్డారు. తెలంగాణలో పట్టణీకరణ వేగంగా సాగుతున్న నేపథ్యంలో విద్యా శాఖ ..మిగతా 2లో



'బోయింగ్ 787' విమానాల
## తనిఖీని మరింత పెంచాల్సిందే

ఆదేశించిన డీజీసీఏ

న్యూఢిల్లీ, జూన్ 13 (ప్రభాత ఉదయం)

గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో జరిగిన విమాన ప్రమాదంలో 241 మంది మరణించిన నేపథ్యంలో డైరక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ) కీలక నిర్ణయం తీసుకుంది. జెనెక్స్ ఇంజిన్‌లతో నడిచే ఎయిర్ ఇండియా బోయింగ్ 787 డ్రీమ్‌లైనర్ విమానాల భద్రతా తనిఖీని మరింత ..మిగతా 2లో

## 16న విచారణకు రండి

కేటీఆర్‌కు మరోసారి ఏసీబీ నోటీసులు

హైదరాబాద్, జూన్ 13 (ప్రభాత ఉదయం)

మాజీ మంత్రి, బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్‌కు మరోసారి ఏసీబీ అధికారులు నోటీసులు జారీ చేశారు. గత ప్రభుత్వ హయాంలో నిర్వహించిన ఫార్ములా ఈ- కేసులో 16న ఉదయం 10 గంటలకు విచారణకు హాజరు కావాలని నోటీసుల్లో పేర్కొన్నారు. ఫార్ములా ఈ కేసులో రెండోసారి కేటీఆర్‌ను విచారించనుంది ఏసీబీ. ఫార్ములా ఈ- కేసులో గత నెల 28న విచారణకు హాజరు కావాలని మే 26న కేటీఆర్‌కు ..మిగతా 2లో



## ఇరాన్‌పై ఇజ్రాయెల్ దాడులు

అణు, సైనిక స్థావరాలే లక్ష్యంగా దాడులు

ఇద్దరు అణు శాస్త్రవేత్తల మృతి

ఇరాన్ అణు కార్యక్రమం శాంతియుతమేనని వాదన

అణు ముప్పు నివారణకేనని ఇజ్రాయెల్ వాదన



2

# 16న విచారణకు రండి



మొదటి పేజీ తరువాయి...

ఏసీబీ అధికారులు నోటీసులు జారీ చేశారు. అయితే, నెలాఖరులో అమెరికా, యూకే పర్యటన షెడ్యూల్ ఇప్పటికే ఖరారైనందున తిరిగి వచ్చిన తరువాత హాజరవుతానని, చట్టాన్ని గౌరవించే వ్యక్తిగా విచారణకు సహకరిస్తానని కేటీఆర్ తెలిపారు. ఈ కేసులో గతంలోనే కేటీఆర్ సహా అప్పటి మున్సిపల్ శాఖ కార్యదర్శి అర్వింద్ కుమార్, హెచ్ఎండీఏ మాజీ చీఫ్ ఇంజనీర్ బీఎల్ఎన్ రెడ్డిలను ఏసీబీ విచారించింది. మరోవైపు ఈడీ సైతం ఈ వ్యవహారంలో దర్యాప్తు చేస్తోంది. సీఎం రేవంత్‌కు కేటీఆర్ సవాల్ : ఏసీబీ నోటీసులపై కేటీఆర్ ఎక్స్ వేదికగా స్పందించారు. ఫార్ములా ఈ కేసులో ఈనెల16న ఏసీబీ విచారణకు సహకరిస్తానని, బాధ్యత గల పౌరుడిగా విచారణకు హాజరవుతానని తెలిపారు. పాలన చేతకాక ప్రజల దృష్టి మళ్లించే యత్నమని విమర్శించారు. ఓటుకు నోటు కేసులో సీఎం రేవంత్‌రెడ్డిను కూడా ఏసీబీ విచారిస్తోందని గుర్తు చేశారు. ఇద్దరం ఏసీబీ విచారణ ఎదుర్కొంటున్నామని, లై డిటెక్టర్ పరీక్షలకు తాను సిద్ధమని, మీరు సిద్ధమా? అని సవాల్ విసిరారు.

జనవరిలో కేటీఆర్‌ను విచారించిన ఏసీబీ : కారు రేసింగ్ కేసులో జనవరి 9న మాజీ మంత్రి కేటీఆర్ స్టేట్‌మెంట్‌ను ఏసీబీ అధికారులు రికార్డు చేశారు. కేటీఆర్ ఇచ్చిన సమాచారం, ఇతరుల విచారణలో వెలుగు చూసిన అంశాలను క్రోడీకరించి తుది దశ దర్యాప్తు చేపట్టారు. అందులో భాగంగానే కేటీఆర్‌ను రెండో సారి విచేరించేందుకు నోటీసులు జారీ చేశారు. గత ప్రభుత్వ హయాంలో నిర్వహించిన ఫార్ములా ఈ కార్ రేసు వ్యవహారంలో 55 కోట్ల రూపాయలు దుర్వినియోగం జరిగినట్లు ఏసీబీ కేసు నమోదు చేసింది. ఈ ఏసీబీ కేసులో ముగ్గురు పేర్లను ఎఫ్ఐఆర్‌లో చేర్చింది. ఏ1గా మాజీమంత్రి కేటీఆర్, ఏ2గా సీనియర్ ఐఏఎస్ అధికారి అర్వింద్ కుమార్, ఏ3గా హెచ్ఎండీఏ మాజీ ఇంజినీర్ బీఎల్ఎన్ రెడ్డిలపై ఎఫ్ఐఆర్ నమోదు చేసి ఏసీబీ అధికారులు దర్యాప్తు చేస్తున్నారు.

ఈ ఏడాది జనవరి 8న సీనియర్ ఐఏఎస్ అర్వింద్ కుమార్, జనవరి 9 మాజీమంత్రి కేటీఆర్, జనవరి 10న హెచ్ఎండీఏ మాజీ చీఫ్ ఇంజినీర్ బీఎల్ఎన్ రెడ్డి, జనవరి 18న గ్రీన్‌కో ఏస్ నెక్ట్స్‌జెన్ ఎండీ చలమలశెట్టి అనిల్‌కుమార్ లను ఏసీబీ అధికారులు విచారణ చేశారు. ఫార్ములా ఈ ఆపరేషన్స్ సంస్థ ప్రతినిధులను, సీఈవోను జూమ్ మీటింగ్ ద్వారా వర్చువల్‌గా అధికారులు విచారణ చేసి సమాచారాన్ని సేకరించారు.

ఫైనల్ చర్యలు చేపట్టే దిశగా : రెండోసారి విచారణలో కేటీఆర్‌ను ప్రశ్నించే అంశాలపై ఏసీబీ విస్తృత స్థాయి కసరత్తు చేస్తోంది. ఇప్పటి వరకు జరిగిన విచారణలో వెల్లడైన అంశాలు, వివిధ సంస్థలు, అధికారులు చెప్పిన అంశాలను క్రోడీకరించిన కొత్త ప్రశ్నలు రూపొందిస్తున్నారు. ఈ విచారణలో కేటీఆర్ చెప్పే అంశాలు, సమాధానాల ఆధారంగా మొత్తం కేసును ఓ కొలిక్కి తెచ్చేందుకు ఏసీబీ ప్రయత్నిస్తోంది. అందుకు అనుగుణంగానే ఫార్ములా ఈ కార్ రేసు ప్రతిపాదనలు, లండన్ కంపెనీతో సంప్రదింపులు, ఒప్పందాలు, చెల్లింపులకు సంబంధించిన పూర్తి పత్రాలను ఏసీబీ సేకరించింది.గతంలోనే ఈ కేసులో ఫిర్యాదుదారుడైన ఎంఏయూడీ ప్రిన్సిపల్ సెక్రటరీ దాన కిశోర్, నిందితుడైన స్పెషల్ చీఫ్ సెక్రటరీ అర్వింద్‌కుమార్ ఇచ్చిన స్టేట్‌మెంట్స్ ఆధారంగా ఏసీబీ అధికారులు కేటీఆర్‌ను ప్రశ్నించారు. తర్వాత కేటీఆర్ చెప్పిన సమాధానాలపై కొందరిని క్రాస్ వెరిఫికేషన్ కూడా చేశారు. అసలు ఫార్ములా-ఈ కార్ రేసు నిర్వహణకు ఎవరు ప్రతిపాదనలు తీసుకువచ్చారు? కారు రేసింగ్ వల్ల ప్రయోజనం ఏంటి? అనే కోణంలో కేటీఆర్ నుంచి గతంలో వివరాలు సేకరించారు. అయితే ఆయన చెప్పిన కొన్ని అంశాలను మిగిలిన వారు తోసిపిచ్చినట్లు సమాచారం. వాటిపైనే ఇప్పుడు ఏసీబీ తుది విచారణ చేపట్టింది. కేసులో విభిన్న కోణాలు, ప్రశ్నలు అన్నింటికీ లాజికల్ కంక్ల్యూజన్ తీసుకొచ్చి ఫైనల్ చర్యలు చేపట్టే దిశగా ఏసీబీ విచారణ సాగుతోంది.

## ఇరాన్‌పై ఇజ్రాయెల్ దాడులు

ఇజ్రాయెల్ జూన్ 13 (ప్రభాత ఉదయం)

పశ్చిమాసియాలో మరోసారి యుద్ధ మేఘాలు కమ్ముకున్నాయి. శుక్రవారం తెల్లవారుజామున ఇరాన్‌పై ఇజ్రాయెల్ భీకర సైనిక చర్యకు పాల్పడింది. ఈ ఊహించని దాడిలో ఇరాన్ రాజధాని టెహ్రాన్‌తో పాటు పలు కీలక నగరాల్లో భారీ పేలుళ్లు సంభవించాయి. ఇరాన్ అణు కేంద్రాలు, సైనిక స్థావరాలే ప్రధాన లక్ష్యంగా ఈ దాడులు జరిగినట్లు అంతర్జాతీయ మీడియా వర్గాలు నివేదిస్తున్నాయి. ఈ పరిణామంతో ప్రాంతీయంగా తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్నాయి, ప్రపంచ దేశాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఇజ్రాయెల్ ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహు కార్యాలయం ఈ దాడులను ధృవీకరించినప్పటికీ, పూర్తి వివరాలను వెల్లడించలేదు. టెహ్రాన్‌లోని పలు నివాస ప్రాంతాలు కూడా దాడుల ధాటికి దెబ్బతిన్నాయని, రివల్యూషనరీ గార్డ్స్ ప్రధాన కార్యాలయం సమీపంలో మంటలు చెలరేగాయని స్థానిక మీడియా కథనాలు ప్రసారం చేస్తున్నాయి.

### ఇజ్రాయెల్ వాదన

ఇరాన్ అణు కార్యక్రమం తమ దేశ భద్రతకు తీవ్ర ముప్పుగా పరిణమించిందని, అణ్వాయుధాల తయారీని నిరోధించడానికే ఈ కఠిన చర్యలు చేపట్టాల్సి వచ్చిందని ఇజ్రాయెల్ రక్షణ శాఖ వర్గాలు పేర్కొన్నాయి. ఇరాన్ అణుబాంబు తయారీకి అత్యంత సమీపంలో ఉందని, ఇప్పటికే తొమ్మిది అణు బాంబులకు సరిపడా అత్యంత శుద్ధి చేసిన యురేనియం నిల్వలను సమకూర్చుకుందని, ఇందులో మూడో వంతు గత మూడు నెలల్లోనే ఉత్పత్తి అయిందని ఐడీఎఫ్ ఒక ప్రకటనలో ఆరోపించింది. దౌత్యపరమైన మార్గాలు విఫలమైన నేపథ్యంలో, తమ పౌరుల భద్రత దృష్ట్యా ఈ చర్య అనివార్యమైందని ఇజ్రాయెల్ స్పష్టం చేసింది. అంతర్జాతీయ అణు ఇంధన సంస్థ నివేదికలు కూడా ఇరాన్ అణు కార్యక్రమం శాంతియుత ప్రయోజనాలకు విరుద్ధంగా సైనిక లక్ష్యాల వైపు సాగుతోందని సూచిస్తున్నాయని ఇజ్రాయెల్ గుర్తుచేసింది.

ఈ సైనిక చర్య కేవలం ఇరాన్ అణు కార్యక్రమంతో సంబంధం ఉన్న సైనిక స్థావరాలు, కీలక మౌలిక సదుపాయాలపైనే కేంద్రీకృతమైందని, ఇరాన్ ప్రజలు తమ లక్ష్యం కాదని ఇజ్రాయెల్ అధికారులు స్పష్టం చేశారు. పౌరులకు ఎలాంటి హాని కలగకుండా అన్ని రకాల జాగ్రత్తలు తీసుకుంటున్నామని, కేవలం ఇరాన్ పాలన అణు ఆశయాలను దెబ్బతీయడమే తమ ఉద్దేశమని వెల్లడించారు.

### ఇరాన్ స్పష్టీకరణ

మరోవైపు, ఇజ్రాయెల్ ఆరోపణలను ఇరాన్ తీవ్రంగా ఖండించింది. తమ అణు కార్యక్రమం పూర్తిగా శాంతియుత ప్రయోజనాల కోసం, విద్యుత్ ఉత్పత్తి వంటి అవసరాల కోసమేనని ఇరాన్ విదేశాంగ శాఖ పునరుద్ఘాటించింది. ఇరాన్ చురుకుగా అణ్వాయుధాలను అభివృద్ధి చేయడం లేదని గతంలో అమెరికా నిఘా వర్గాలు కూడా అంచనా వేశాయని గుర్తుచేసింది. నటాంజ్, ఫోర్డోలలోని తమ ప్రధాన అణు శుద్ధి కర్మాగారాలు అత్యంత భద్రత నడుమ, వైమానిక దాడుల నుండి రక్షణ పొందేలా భూగర్భంలో, పర్వతాల్లో నిర్మించబడ్డాయని తెలిపింది. ఇజ్రాయెల్ దురాక్రమణకు తగిన ప్రతీకారం ఉంటుందని ఇరాన్ హెచ్చరించింది.

### భవిష్యత్ చర్చలపై నీలినీడలు

ఈ దాడుల నేపథ్యంలో, ఒమన్‌లో అమెరికా మధ్యవర్తిత్వంతో ఇరాన్ ప్రతినిధులతో జరగాల్సిన పరోక్ష చర్చల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారింది. ఇప్పటికే పలుమార్లు వాయిదా పడుతూ వస్తున్న ఈ చర్చలు, తాజా పరిణామాలతో మరింత సంక్లిష్టంగా మారే అవకాశం ఉంది. ఈ దాడులు పశ్చిమాసియాలో ఉద్రిక్తతలను మరింత పెంచుతాయని, విస్తృత స్థాయి యుద్ధానికి దారితీసే ప్రమాదం ఉందని అంతర్జాతీయ పరిశీలకులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఐక్యరాజ్యసమితి, పలు ప్రపంచ దేశాలు ఇరుపక్షాలు సంయమనం పాటించాలని విజ్ఞప్తి చేశాయి.

## పాఠశాలల్లో విద్యా ప్రమాణాల పెంపే లక్ష్యం

మొదటి పేజీ తరువాయి...

పురపాలక శాఖతో సమన్వయం చేసుకొని హెచ్ఎండీఏ, మున్సిపల్ లేఅవుట్లలో సామాజిక వసతుల కోసం గుర్తించిన స్థలాల్లో పాఠశాలలు ఏర్పాటు చేయాలన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ- ఇలా వివిధ విభాగాల కింద ఇంటర్మీడియట్ వరకు ఉన్న వివిధ విద్యా సంస్థలను హేతుబద్ధీకరించి ప్రతి పాఠశాలలో నిర్ధిష్ట సంఖ్యలో విద్యార్థులు ఉండేలా చూడాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. నాణ్యమైన భోజనం, యూనిఫాంలు, పాఠ్య పుస్తకాలు అందిస్తుండడంతో పెద్ద సంఖ్యలో విద్యార్థులు గురుకులాల వైపు మొగ్గు చూపుతున్నారని.. డే స్కాలర్స్‌కూ ఆ పాఠశాలల్లోనే అవన్నీ అందించే విషయంపై అధ్యయనం చేయాలని అధికారులకు సూచించారు. పిల్లలకు కుటుంబం, సమాజం ప్రాధాన్యాన్ని వివరించడంతో పాటు- కుటుంబం, సమాజం పట్ల వారి బాధ్యతను తెలియజేసేలా కౌన్సెలింగ్ ఇప్పిస్తే వారు మానసికంగా దృఢంగా తయారవడంతో పాటు- బాధ్యతాయుతమైన పౌరులుగా రాణిస్తారని సీఎం రేవంత్ అభిప్రాయపడ్డారు. అందరికీ విద్యనుచేరువ చేయాలన్న లక్ష్యంతో ఈ ఏడాది కొత్తగా 571 పాఠశాలలు ప్రారంభిస్తున్నామని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందించాలని తెలిపారు. విద్యార్థులకు భాషా పరిజ్ఞానంతో పాటు- నైపుణ్యాలు పెంచేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. లేఅవుట్లలో ప్రజల అవసరాల కోసం కోటాయించిన స్థలాల్లో బడులు నిర్మించాలని ఆదేశించారు. గురుకులాల తరహాలో సౌకర్యాల కల్పనపై అధ్యయనం చేయాలని సూచించారు. డేస్కాలర్లకూ భోజనం, యూనిఫామ్, పుస్తకాల సరఫరాపై అధ్యయనం చేయాలని పేర్కొన్నారు. పిల్లలకు కుటుంబం, సమాజంపై బాధ్యత తెలిసేలా కౌన్సిలింగ్ ఇప్పించాలని స్పష్టం చేశారు.

## విజయ్ రూపానీ కుటుంబానికి మోడీ పరామర్శ

మొదటి పేజీ తరువాయి...

గుజరాత్ వెళ్లిన ప్రధాని మోదీ ప్రమాదం జరిగిన స్థలాన్ని పరిశీలించారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రుల యోగక్షేమాలు అడిగారు. అనంతరం విజయ్ రూపానీ ఇంటికివెళ్లి కుటుంబసభ్యులతో తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా పీఎం మోదీ.. విజయ్‌భాయ్ మన మధ్య లేరనేది ఊహించలేనిదన్నారు. తనకు దశాబ్దాలుగా ఆయన తెలుసన్న మోదీ.. భుజం భుజం కలిపి.. తామిద్దరం కలిసి పనిచేశామని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. అత్యంత సవాలుతో కూడిన సమయాల్లో కూడా విజయ్‌భాయ్ వినయపూర్వకంగా కష్టపడి పనిచేసేవారని మోదీ అన్నారు. పార్టీ సిద్ధాంతానికి దృఢంగా కట్టుబడి ఉండేవారని, ఉన్నత స్థాయికి ఎదిగి, వివిధ బాధ్యతలను నిర్వహించి, గుజరాత్ ముఖ్యమంత్రిగా ఎంతోశ్రద్ధాశక్తులతో సేవలందించారని మోదీ కీర్తించారు. రాజ్‌కోట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో అయినా, రాజ్యసభ ఎంపీగా అయినా, రాష్ట్ర బిజెపి అధ్యక్షుడిగా అయినా, క్యాబినెట్ మంత్రిగా, రాష్ట్ర ప్రభుత్వంలో ముఖ్యమంత్రిగా అయినా, ఆయనకు కేటాయించిన ప్రతి బాధ్యతలోనూ ఆయన ఎల్లప్పుడూ ఒక ప్రత్యేకమైన ప్రతిభను కనబరిచారని మోదీ చెప్పారు. విజయ్‌భాయ్ గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఆయనతో కలిసి పనిచేసే అవకాశం తనకు లభించిందని, గుజరాత్ అభివృద్ధి ప్రయాణాన్ని ముందుకు తీసుకెళ్లడానికి ఆయన అనేక చర్యలు తీసుకున్నారని ప్రధాని మోదీ అన్నారు.



## 'బోయింగ్ 787' విమానాల తనిఖీని మరింత పెంచాల్సిందే

మొదటి పేజీ తరువాయి...

పెంచాలని శుక్రవారం ఆదేశించింది.

టాటా గ్రూప్ యాజమాన్యంలో ఎయిర్ ఇండియా ఉంది. ప్రస్తుతం ఎయిర్ ఇండియా ఫ్లీట్‌లో 26 బోయింగ్787-8 విమానాలు, 7 బోయింగ్ 787-9లు ఉన్నాయి. ఈ విమానాల్లోని వివిధ వ్యవస్థలను తనిఖీలు చేయాలని, కచ్చితంగా టేకాఫ్ పారామితులను సమీక్షించాలని ఏవియేషన్ వాచ్‌డాగ్ డీజీసీఏ స్పష్టం చేసింది.

జెనెక్స్ ఇంజిన్‌లతో నడిచే బోయింగ్ 787-8, బోయింగ్ 787-9 విమానాల విషయంలో అదనపు నిర్వహణ చర్యలను తక్షణమే అమలు చేయాలని ఎయిర్ ఇండియాను డీజీసీఏ ఆదేశించింది. అంతేకాదు ఈ చర్యలను డీజీసీఏ ప్రాంతీయ కార్యాలయాలతో సమన్వయంతో నిర్వహించాలని స్పష్టం చేసింది.

ఘోర ప్రమాదం

గురువారం మధ్యాహ్నం అహ్మదాబాద్ నుంచి లండన్‌కు బయలుదేరిన ఎయిర్ ఇండియా బోయింగ్ 787-8 విమానం టేకాఫ్ అయిన కొద్ది సేపటికే కూలిపోయింది. దీనితో విమానంలోని 242 మందిలో ఒక్కరు తప్ప, మిగిలిన వారందరూ మరణించారు. ఈ విమానం జెనెక్స్ ఇంజిన్‌తో నడిచింది. అందుకే దీనిపై ఇన్‌స్పెక్షన్‌కు డీజీసీఏ ఆదేశాలు జారీ చేసింది.

జనవరి 15 నుంచి

జనవరి 15 నుంచి బోయింగ్ 787 విమానాలకు వన్-టైమ్ తనిఖీలు చేయాలని డీజీసీఏ ఆదేశించింది. ఇందులో ఇంధన పారామితి పర్యవేక్షణ, క్యాబిన్ ఎయిర్ కంప్రెసర్, దానికి సంబంధించిన వ్యవస్థల తనిఖీ, ఎలక్ట్రానిక్ ఇంజిన్ కంట్రోల్ సిస్టమ్ టెస్ట్, ఇంజిన్ ఇంధన ఆధారిత యాక్చుయేటర్-ఆపరేషన్ టెస్ట్, ఆయిల్ సిస్టమ్ ఇన్‌స్పెక్షన్ సహా ఇంకా పలు సిస్టమ్‌ల తనిఖీలు ఉన్నాయి.

అలాగే హైడ్రాలిక్ వ్యవస్థ సర్వీస్‌బిలిటీ చెక్, టేకాఫ్ పారామీటర్స్‌ను తనిఖీ చేయాలని డీజీసీఏ ఆదేశించింది.

డీజీసీఏ జారీ చేసిన ఉత్తర్వు ప్రకారం, తదుపరి నోటీస్ వచ్చే వరకు ట్రాన్సిట్ ఇన్‌స్పెక్షన్ చేయాలి. అలాగే రెండు వారాల్లోపు విద్యుత్ అస్యూరెన్స్ చెక్స్ చేయాలి.

అలాగే "దీ787-8/9 విమానాల్లో గత 15 రోజులుగా పునరావృతమైన స్నాగ్‌ల సమీక్ష ఆధారంగా నిర్వహణ చర్యలను త్వరగా క్లోజ్ చేయాలి" అని డీజీసీఏ పేర్కొంది. తరువాత ఈ తనిఖీల నివేదికలను సమీక్ష కోసం తమకు సమర్పించాలని డీజీసీఏ స్పష్టం చేసింది.

జెనెక్స్ ఇంజిన్‌లను జీఈ ఏరోస్పేస్ తయారు చేసింది. అందుకే ఇది ఎయిర్ ఇండియాకు, అహ్మదాబాద్ విమాన ప్రమాద దర్యాప్తునకు సహకరిస్తామని ప్రకటించింది.

"మేము మా ఎమెర్జన్సీ రెస్పాన్స్ టీమ్‌ను సిద్ధం చేశాం. మా కస్టమర్ (ఎయిర్ ఇండియా)కు, విమాన ప్రమాదంపై దర్యాప్తునకు సహకరించడానికి సిద్ధంగా ఉన్నాం" అని జీఈ ఏరోస్పేస్ ప్రతినిధి ఓ ప్రకటనలో తెలిపారు

## విమాన ప్రమాద స్థలాన్ని సందర్శించిన ప్రధాని మోడీ

మొదటి పేజీ తరువాయి...

సమీక్ష నిర్వహించారు. అక్కడి నుంచి నేరుగా అహ్మదాబాద్ సివిల్ ఆసుపత్రికి చేరుకున్నారు. ప్రమాదం నుంచి ప్రాణాలతో బయటపడిన ఏకైక విమాన ప్రయాణికుడు విశ్వాస్ కుమార్‌ను ప్రధాని పరామర్శించారు. గాయపడిన ఇతర మెడికోలతోనూ మోదీ మాట్లాడి ధైర్యం చెప్పారు. ఆయన వెంట గుజరాత్ సీఎం భూపేంద్ర పటేల్, కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర హోంమంత్రి హర్ష్ సంఘవి తదితరులు ఉన్నారు. అనంతరం ఈ ప్రమాదంపై మోదీ స్పందించారు. ఇది ఊహించని పెను విషాదమని, బాధిత కుటుంబాల బాధను తాను అర్థం చేసుకోగలనంటూ విచారం వ్యక్తం చేశారు. ఆప్తులను కోల్పోయిన బాధ దీర్ఘకాలం ఉంటుందని, ఆ వేదనను మాటల్లోనే చెప్పలేమని అన్నారు. ఈ విషాద సమయంలో తన ఆలోచనంతా బాధిత కుటుంబాల గురించేనని తెలిపారు. మరోవైపు ఎయిరిండియా ఎండీ, సీఈఓ క్యాంప్‌బెల్ విల్సన్ కూడా ప్రమాదం జరిగిన ప్రాంతానికి వెళ్లి ఘటన జరిగిన తీరును పరిశీలించారు. ఆసుపత్రిలో క్షతగాత్రులను పరామర్శించారు. బ్రిటిష్ హైకమిషన్ అధికారులు నేడు అహ్మదాబాద్‌కు చేరుకున్నారు. ప్రమాద స్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. జాగిలాల సాయంతో మృతదేహాల కోసం శిథిలాల కింద గాలిస్తున్నారు. ఈ ప్రమాద సమయంలో విమానంలో మొత్తం 242 మంది ప్రయాణికులు, సిబ్బంది ఉన్నారు. వీరిలో 241 మంది ప్రాణాలు కోల్పోయారు. ఒకే ఒక్క ప్రయాణికుడు మృత్యుంజయుడిగా బయటపడ్డారు. గుజరాత్ మాజీ సీఎం, భాజపా నేత విజయ్ రూపాణీ కూడా ఈ ప్రమాదంలో మృతి చెందారు. ఇక, ఈ విమానం బీజే వైద్య కళాశాల మెడికోల వసతి గృహ సముదాయంపై కూలిన సంగతి తెలిసిందే. దీంతో అందులోని 24 మంది మృత్యువాత పడ్డారు.

## నేను విమానం నుండి దూకలేదు

మొదటి పేజీ తరువాయి...

కూలిపోయిన భయానక క్షణాలను తలుచుకుని భారత సంతతికి చెందిన 40 ఏళ్ల బ్రిటిష్ పౌరుడు రమేష్ విశ్వాస్ కుమార్ చిగురుటాకులా వణికిపోయారు. ప్రస్తుతం ఆసుపత్రులో ఆయన చికిత్స పొందుతున్నారు. అకస్మాత్తుగా భవంతిలోకి విమానం దూసుకుపోయి పేలిపోయిందని, సెకండ్లలోనే అంతా జరిగిపోయిందని తెలిపారు. తన సీటు సమీపంలో భారీ డ్యామేజ్ జరిగిందని అన్నారు. సీటు ఊడిపోవడంతో పక్కకు పడడంతో తాను బతికానని అన్నారు. అనూహ్య రీతిలో ప్రాణాలతో బయటపడ్డారు విశ్వాస్ కుమార్ రమేశ్. ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆయన.. ప్రమాద క్షణాలను గుర్తుచేసుకున్నారు. విమానం కూలగానే తాను కూర్చున్న సీటు- ఊడి పడిరదని, అందువల్లే తాను బతికి బయటపడ్డానన్నారు. నేను విమానం నుంచి దూకలేదు. టేకాఫ్ అయిన కాసేపటికే విమానం ముక్కల్కెంది. నా సీటు విరిగిపోవడం తో దూరంగా ఎగిరిపడ్డా. అందుకే విమానంలో చెలరేగిన మంటలు నాకు అంటుకోలేదని విశ్వాస్ కుమార్ చికిత్స సమయంలో వైద్యులకు తెలిపారు. ఈ ప్రమాదంలో ఆయన శరీరంపై పలుచోట్ల గాయాలు అయ్యాయి. వాటినుంచి కోలుకుంటున్న ఆయన తాజాగా మీడియాతో మాట్లాడారు. అంతా నా కళ్ల ముందే జరిగింది. ఎలా బతికానో నాకే అర్థం కాలేదు. విమానం కింద పడగానే నేను కూడా చనిపోయానని అనుకున్నా. కళ్లు తెరిచి చూసేసరికి హాస్టల్ భవనం శిథిలాల్లో ఉన్నా. శిథిలాల నుంచి మెల్లగా నడుచుకుంటూ వెళ్లా. మంటల ధాటికి నా ఎడమ చేయికి గాయమైంది' అని విశ్వాస్ తెలిపారు. అహ్మదాబాద్ సివిల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఈ ప్రయాణికుడిని శుక్రవారం ప్రధాని మోదీ పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. విశ్వాస్‌కు ఎలాంటి ప్రాణాపాయం లేదని వైద్యులు తెలిపారు. బ్రిటన్‌లో నివాసముంటున్న విశ్వాస్‌కుమార్.. గుజరాత్‌లోని తన కుటుంబానికి కలిసేందుకు వచ్చారు. తిరుగు ప్రయాణంలో ఈ ఘటన చోటు- చేసుకుంది. ప్రమాదం జరిగిన ఎయిరిండియా విమానంలోని 11-ఏ సీటు-లో విశ్వాస్ కుమార్ కూర్చున్నారు. ప్రమాదం అనంతరం రక్తపుమరకలతో నడుచుకుంటూ వచ్చి ఆయన అంబులెన్సు ఎక్కారు. ఆ దృశ్యాలు వైరల్‌గా మారాయి. గురువారం జరిగిన ఈ ప్రమాదంలో విమానంలోని 241 మంది ప్రాణాలు కోల్పోగా.. విశ్వాస్ ఒక్కడే మృత్యుంజయుడిగా బయటపడ్డారు. ఈ ప్రమాదం వల్ల బీజే వైద్య కళాశాల వసతిగృహంలో మరో 24 మంది మృతి చెందారు.

## మళ్లీ పెరుగుతున్న కరోనా భయం

ఆరోగ్య కేంద్రాల్లో ఆర్టీపీసీఆర్ పరీక్షలకు సిద్ధం

గాంధీ, ఫీవర్ ఆసుపత్రులలో అందుబాటులోకి కరోనా పరీక్షల సేవలు

వృద్ధులు మాత్రం జాగ్రత్తగా ఉండాలని సూచిస్తున్న వైద్యులు

బూస్టర్ డోసు అవసరమైతేనే నిర్ధారించుకోవాలంటున్న నిపుణులు

న్యూఢిల్లీ, జూన్ 13 (ప్రభాత ఉదయం)

దేశ వ్యాప్తంగా కరోనా కేసులు పెరుగుతున్న నేపథ్యంలో వైద్య ఆరోగ్యశాఖ అప్రమత్తమైంది. ఇప్పటికే అన్ని పట్టణ ఆరోగ్య కేంద్రాల్లో ఆర్టీపీసీఆర్ పరీక్షల కోసం సిద్ధం చేసింది. లక్షణాలు ఉంటే ఎవరైనా దగ్గరలోని యూపీహెచ్‌సీలకు వెళ్లి పరీక్ష చేయించుకోవచ్చని వైద్య ఆరోగ్య శాఖ అధికారులు సూచినలు చేస్తున్నారు.

91 ఆరోగ్య కేంద్రాల్లో : ప్రభుత్వ పరిధిలోని గాంధీ, ఫీవర్ ఆసుపత్రిలో సైతం కరోనా పరీక్షలు చేస్తున్నారు. ఇటీవలి ఓ కార్పొరేట్ ఆసుపత్రి పరిధిలో ఒకే కుటుంబానికి చెందిన 9 మందికి కరోనా నిర్ధారణ అయినట్లు సమాచారం తెలిసింది. ఇందులో 3 నెలల వయసున్న ఇద్దరు చిన్న పిల్లలు కూడా ఉన్నారు. గాంధీ ఆసుపత్రిలో ఒకరిద్దరూ కరోనాతో ట్రీట్‌మెంట్ పొందుతున్నట్లు సమాచారం.

కరోనా వ్యాప్తి : నగరంలో అందుబాటులో ఉన్న దాదాపు 91 యూపీహెచ్‌సీల పరిధిలో ఎవరికైనా కరోనా లక్షణాలు బయట పడితే వారు పరీక్షలు చేయించుకొని నిర్ధారణ అయితే ఇంటికే పరిమితం కావడం వల్ల ఇతరులకు సోకకుండా ఉంటుందని వైద్యులు సూచిస్తున్నారు. వివిధ రకాల మ్యూటేషన్‌లతో కరోనా వ్యాప్తి చెందుతున్నట్లు నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా హెచ్445ఆర్, ఎన్487డీ, ఎల్ఎఫ్.7, ఎల్పీ 8.1.2. తదితర రకాలు ఎక్కువగా ఈ వ్యాధి వ్యాప్తికి కారణమవుతున్నాయని నిపుణులు పేర్కొంటున్నారు.

అయితే చాలా మందిని పరిశీలిస్తే స్వల్ప లక్షణాలు మాత్రమే ఉంటున్నాయి. తలనొప్పి, జ్వరం, గొంతునొప్పి, ఒళ్లు నొప్పులు, రుచి, వాసన కోల్పోవడం లాంటి లక్షణాలతో బాధపడుతున్నారు. పరీక్షల కోసం శాంపిళ్లు ఇచ్చి రిపోర్టు వచ్చే లోపే చాలామందిలో కరోనా లక్షణాలు తగ్గుముఖం పడుతున్నాయని పేర్కొంటున్నారు.

బూస్టర్ డోసు కోసం ఆరా : కరోనా కేసులతో చాలామంది 60, 70 ఏళ్లు దాటిన వృద్ధులు బూస్టర్ డోసు కోసం ప్రభుత్వ ఆసుపత్రుల వద్ద ఆరా తీస్తున్నారని తెలిసింది. గతంలో హైదరాబాద్‌లోని ప్రభుత్వ ఆసుత్రులలో కరోనా వ్యాక్సిన్ అందుబాటులో పెట్టారు. ఇప్పటికే 4 ఏళ్లు గడిచిపోవడంతో బూస్టర్ డోసుపై ప్రజల్లో మళ్లీ చర్చ నడుస్తోంది.

వ్యాధి నిరోధక శక్తి : 60 ఏళ్లు దాటడటం ఇప్పటికే మధుమేహం, క్యాన్సర్, అధిక రక్తపోటు లాంటి జబ్బులతో బాధపడే వారు అవయవ మార్పిడి చేయించుకున్న వారు దీర్ఘకాలిక వ్యాధులకు మెడిసిన్స్ తీసుకుంటున్న వారిలో వ్యాధి నిరోధక శక్తి ఇతరుల కంటే తక్కువగా ఉంటుంది. సాధారణ వ్యక్తుల కంటే వయసు పైబడినవారు కరోనా విషయంలో మరింత అప్రమత్తంగా ఉండాలని వైద్యులు చెబుతున్నారు. నిపుణులను సంప్రదించి మాత్రమే బూస్టర్ డోసు అవసరమా లేదా? అని నిర్ధారించుకొని అవసరమైతే తీసుకోవాలని సూచిస్తున్నారు.

# నేడు రాజేంద్రనగర్, మైలార్‌దేవ్‌పల్లి, కాటేదాన్, హిమాయత్ సాగర్, షాపూర్ ఇబ్రహీం బాగ్, నార్సింగిలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం

రాజేంద్రనగర్/శంషాబాద్/బండ్లగూడ/గండిపేట, జూన్ 13(ప్రభాత ఉదయం) రాజేంద్రనగర్ విద్యుత్ సెక్షన్ పరిధిలో వివిధ మరమ్మత్తుల నిమిత్తం శనివారం విద్యుత్ సరఫరా లో అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ దుర్గ ప్రసాద్ తెలిపారు. సెక్షన్ పరిధిలోని జనచైతన్య విద్యుత్ ఫీడర్ పరిధిలో శనివారం మధ్యాహ్నం రెండున్నర నుండి సాయంత్రం 5:30 వరకు జన చైతన్య, సాయి భవాని, సన్ రైస్ హెూమ్స్, వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలోని రాజేంద్రనగర్, వ్యవసాయ విశ్వవిద్యాలయం ప్రాంతాలలో ఉదయం 9:30 నుండి మధ్యాహ్నం 12:30 వరకు , నాయుడు కాలనీ విద్యుత్తు ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 2:30 నుండి సాయంత్రం 5:30 వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.



### మైలార్ దేవుపల్లి లో...

మైలార్ దేవుపల్లి విద్యుత్ సెక్షన్ పరిధిలోని బండ్లగూడ విద్యుత్ ఫీడర్ పరిధిలో శనివారం మధ్యాహ్నం రెండున్నర నుండి మూడు గంటల వరకు అయేషా కాలనీ, అలీ నగర్, అహమ్మద్ నగర్, కింగ్స్ రెవెన్యూ, యూసఫ్ గుల్షన్ కాలనీ, మైలార్దేవ్పల్లి గ్రామ విద్యుత్ ఫీడర్, బృందావన్ కాలనీ విద్యుత్ ఫీడర్ పరిధిలో ఉదయం 9:30 నుండి మధ్యాహ్నం 12:30 వరకు, మధ్యాహ్నం రెండున్నర నుండి సాయంత్రం ఐదు గంటల వరకు మైలార్దేవ్ పల్లి, ప్రగతి కాలనీ, బృందావన్ కాలనీ, టాటా నగర్ ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ శ్రీనివాస్ తెలిపారు.

### కాటేదాన్ లో...

కాటేదాన్ విద్యుత్తు సెక్షన్ పరిధిలో వివిధ మరమ్మత్తుల నిమిత్తం శనివారం ఉదయం 9:30 నుండి మధ్యాహ్నం 12:30 వరకు లక్ష్మి కూడా విద్యుత్ లీడర్ పరిధిలో గల ప్రాంతాలైన లక్ష్మిగూడ గ్రామం, హౌసింగ్ బోర్డ్ కాలనీ, గణేష్ నగర్, టీఎన్జీవోస్ కాలనీ, అమ్మ గార్డెన్, పైనీరు స్కూల్, వాంబే కాలనీ విద్యుత్ పీటర్ పరిధిలో మధ్యాహ్నం2:30 గంటల నుండి సాయంత్రం 5:30 వరకు లక్ష్మీగూడ, వాంబే కాలనీ, రాజీవ్ గృహకల్ప భవన సముదాయం, టెలిఫోన్ కాలనీ, బృందావన్ కాలనీ ప్రాంతాలలో విద్యుత్ సరఫరా లో అంతరాయం ఉంటుంది సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ ప్రవీణ్ తెలిపారు.

### హిమాయత్ సాగర్ లో...

హిమాయత్ సాగర్ విద్యుత్ సెక్షన్ పరిధిలో గల గంధం కూడా విద్యుత్ సబ్స్టేషన్ పరిధిలోని వాంతేజ్ విద్యుత్ ఫీడర్ పరిధిలో ఉదయం 10 నుండి 10:30 వరకు వాంటేజ్ షోరూం ప్రాంతంలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ అమర్ సింగ్ తెలిపారు.

### షాపూర్ సెక్షన్ లో...

షాపూర్ విద్యుత్ సెక్షన్ పరిధిలో శనివారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు శంకరాపురం, షాపూర్ పారిశ్రామిక వాడ లాల్లో మధ్యాహ్నం 2:30 నుండి సాయంత్రం 6 గంటల వరకు పెద్ద షాపూర్, ఝూన్సీ మియా గూడ, గంధం గూడ, ఆటోనగర్, అల్లికోల్ తాండ, మదనపల్లి ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ సురేష్ రెడ్డి తెలిపారు.

### ఇబ్రహీం బాగ్ (మణికొండ) లలో...

ఇబ్రహీం భాగు విద్యుత్ సెక్షన్ పరిధిలో డాలర్ హిల్స్ లీడర్ పరిధిలో శనివారం సాయంత్రం 4:00 గంటల నుండి 5:00 గంటల వరకు శ్రీరామ్నగర్ కాలనీ, సెక్రటేరియట్ కాలనీ, హనుమాన్ నగర్, విజేత బ్యాక్ గ్రౌండ్, జన చైతన్య విద్యుత్ ఫీడర్ పరిధిలో ఉదయం 10:30 నుండి 11 గంటల వరకు హనుమాన్ నగర్, నాగేశ్వరరావు వెంచర్, ఎంప్లాయిస్ కాలనీ, తిరుపతమ్మ ట్రాన్స్ఫార్మర్, శ్రీ హెూమ్స్, ఎన్ స్టూడియో విద్యుత్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం మూడున్నర నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు పంచవటి కాలనీ, రోడ్ 16 నుండి 32, 5జి,5 ఈ, 5 హెచ్, 5ఐ, 5జె, 5కె,,5ఎల్, జన చైతన్య కాల నీ, న్యూ అల్కాపూర్ విద్యుత్ ఫీడర్ పరిధిలో శనివారం ఉదయం 10:00 నుండి 10:30 వరకు అల్కాపూర్ రోడ్ నెంబర్ 13 నుండి 22 వరకు, రోడ్ నెంబర్ 25, ఆర్ ఆర్ విలేజ్ పాయింట్, పీజీ కాలేజ్ విద్యుత్ ఫీడర్ పరిధిలో శనివారం ఉదయం 9:30 నుండి 10:30 వరకు అల్కాపూర్ రోడ్ నెంబర్ 1,2, సెక్టర్ 2 ఏ, బి, సి, ఆదిత్య ఫోర్ట్, శివాలయం, తిరుమల హిల్స్, డాలర్ హిల్స్, క్రిజ ఎంక్లేవ్, ఓల్డ్ అల్కాపూర్ విద్యుత్ ఫీడర్ పరిధిలో శనివారం ఉదయం 10:00 నుండి 10:30 వరకు కుతుబ్షా కాలనీ, పెంటయ్య నగర్ కాలనీ, స్కైలా అపార్ట్మెంట్, వినాయక నగర్ ఫేస్-2, లాంకో విద్యుత్ ఫీడర్ ప్రజలు ఉదయం 9 గంటల నుండి 11 గంటల వరకు అల్కాపూర్ రోడ్ నెంబర్ 3 నుండి 13 వరకు, సచివాలయం విద్యుత్తు ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 3 నుండి 3:30 గంటల వరకు అల్కాపూర్ హెక్టర్ 2ఏ, బి, అల్కాపూర్ సెక్టర్ సి, అల్కాపూర్ సెక్టర్ డి, సెక్రటేరియట్ కాలనీ, ఆదిత్య ఫోర్ట్ విల్లాస్, పుప్పాల గూడ విద్యుత్ ఫీడర్ పరిధిలో శనివారం మధ్యాహ్నం 3 నుండి 3:30 గంటల వరకు సాయి గౌతమి కాలనీ, మాతృ శ్రీ కాలనీ, అగ్రికల్చర్ కాలనీ ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ కె సంతోష్ కుమార్ తెలిపారు.

### నార్సింగి లో...

నార్సింగి విద్యుత్ ఫీడర్ పరిధిలో కొత్త సర్వీసులను విడుదల చేయటానికి నిర్వహణ నిమిత్తం శనివారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ మణికంఠ తెలిపారు. సెక్షన్ పరిధిలో పీజీ కాలేజ్ విద్యుత్ పీటర్ పరిధిలో ఉదయం 9:30 నుండి 10:30 వరకు ఫెయిర్ ఫీల్డ్ కాలనీ, ఇవివి కాలనీ, పయనీర్ కాలనీ, వెంకటేశ్వర కాలనీ, వివేకానంద విద్యుత్ ఫీడర్ పరిధిలో శనివారం ఉదయం 10 నుండి 11 గంటల వరకు నార్సింగి గ్రామం, నార్సింగి హైట్స్, క్యూబా కాలనీ, క్వాస కాలనీ, వివేకానంద నగర్, కోకాపేట్ విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో బాబు ఖాన్ విద్యుత్ పీటర్ పరిధిలో ఉదయం 9 గంటల నుండి 9:30 వరకు 250 యాడ్స్, గోల్డెన్ మెయిల్, బాబు ఖాన్ విల్లాస్, గ్రాండ్ ఇన్ఫ్రా టెక్ విల్లా, దంత స్వీట్ హౌస్, ఐక్య పాత్ర విద్యుత్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 3 నుండి3:30 వరకు శేరినిటీ అపార్ట్మెంట్, ఉదయ్ నగర్ కాలనీ, రెడ్డి బస్తి, కోకాపేట్ ప్రభుత్వ పాఠశాల ప్రాంతం, డి పి ఆర్ అపార్ట్మెంట్, ఎర్త్ వుడ్ అపార్ట్మెంట్, రాజ పుష్ప, వెస్ట్ ఎవెన్యూ విల్లాస్, ఓపెన్ స్కై విల్లాస్, వెరిటెక్స్, కోకాపేట్ విద్యుత్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 3 నుండి 3:30 గంటల వరకు కోకాపేట్, ల్యాండ్ జ అపార్ట్మెంట్, జశ్విత లగ్జరీ అపార్ట్మెంట్, కోకాపేట్, కోకాపేట్ 80 యాడ్స్, రాజీవ్ గృహకల్ప, గ్రీన్ బ్లౌజ్ మోడల్స్, ఈడెన్ గార్డెన్, పా లో మీ ఊరు స్టోర్స్, అల్లు ర నార్త్ స్టార్ విల్లాస్, ఇబ్రహీం భాగ్ విద్యుత్ సబ్స్టేషన్ పరిధిలో ఉస్మాన్ సాగర్ ఫీడర్ పరిధిలో ఉదయం 9 గంటల నుండి 12 వరకు రాందేవ్ గూడ, ఇబ్రహీం భాగ్, నార్సింగి రోడ్, తారామతి బరదారి ప్రధాన రహదారి, వాసవి విద్యుత్ ఫీడర్ పరిధిలో ఉదయం తొమ్మిది నుండి మధ్యాహ్నం 12 వరకు వైయస్సార్ కాలనీ, వెంకటేశ్వర కాలనీ, భాష కాలనీ, అలిజాపూర్, ఇవివి కాలనీ, ఫెయిర్ ఫీల్డ్ కాలనీ, ఇబ్రహీం బాగ్, మిలిటరీ వన్ విద్యుత్ పీటర్ పరిధిలో ఉదయం 9 నుండి 12 వరకు రాందేవ్ గూడ, వన్ మోర్ నగర్ కాలనీ, లక్నాపూర్ విలేజ్, ఫెయిర్ ఫీల్డ్ కాలనీ, ఏవీవీ కాలనీ, పయనీర్ ఎస్టేట్, వెంకటేశ్వర కాలనీ ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు నార్సింగి విద్యుత్ సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ మణికంఠ తెలిపారు. విద్యుత్ వినియోగదారులు విద్యుత్ సరఫరా లో ఉన్న అంతరాయానికి సిబ్బందికి సహకరించాలని ఆయా సెక్షన్ల అసిస్టెంట్ ఇంజనీర్లు కోరారు.



బంజార కాలనీలో పర్యటిస్తున్న మైలార్ దేవుపల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి

## బంజార కాలనీలో కార్పొరేటర్ పర్యటన

బుద్వేల్, జూన్13(ప్రభాత ఉదయం): మైలార్దేవుపల్లి డివిజన్ బంజార కాలనీలో శుక్రవారం కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి పర్యటించి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. రానున్న వర్షాకాలనీ దృష్టిలో ఉంచుకుని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండ చూడాలని అధికారులను కోరారు. ఈ బస్తీలో భూ గర్భ డ్రైనేజీ పైప్ లైన్ లేకపోవడం, మట్టి రోడ్డు ఉం డటం వల్ల వర్షం వచ్చినప్పుడు వరద నీరు చేరుకుని ఇబ్బందులు కలుగుతున్నట్లు తన దృష్టికి వచ్చిందన్నారు. బస్తీ డౌన్ గా ఉన్నందున ఈ సమస్య ఏర్పడుతుందన్నారు. భవిష్యత్తులో ఎలాం టి సమస్యలు తలెత్తకుండ స్ట్రామ్ వాటర్ డ్రైయిన్. సివరేజ్ డ్రైనేజీ పైపు లైన్లు ఏర్పాటు చేయడానికి అధికారులు ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మైలార్దేవుపల్లి జలమండలి డిప్యూటీ జనరల్ మేనేజర్ రేణుక. సూపర్వైజర్ ప్రసాద్, జీహెచ్ఎంసీ ఏఈ నర్సిం బ్రహ్మ మూర్తి. వర్క్ ఇన్స్పెక్టర్ రాహుల్. స్థానిక నాయకులు బుచ్చిరెడ్డి, చందు నాయక్, ఎల్వీ రెడ్డి, శ్రీకాంత్, శంకర్, మదుసూదన్రెడ్డి, తలారి చిన్న. మన్మోహన్ రెడ్డి క్రిష్ణారెడ్డి, శేఖర్, రాజేశ్ తదితరులు పాల్గొన్నారు



నేతాజీ నగర్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో చేరిన వర్షం నీరు

## తమ పాఠశాలకు సహాయం చేయాలి

బుద్వేల్, జూన్13(ప్రభాత ఉదయం) : గురువారం కురిసిన వర్షానికి మైలార్దేవుపల్లి డివిజన్ పరిధిలోని నేతాజీ నగర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆవరణలోకి వరద నీరు వచ్చి చేరడంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. పాఠశాల ఆవరణ అం తా బురద మయంగా తయారైంది. స్థానికులు, స్వచ్ఛంద సంస్థల సభ్యులు సహకరించి పాఠశాల ఆవరణలోకి వర్షం నీరు రాకుండ పనులు చేయాలని పాఠశాల ప్రధానోపాద్యాయురాలు మమత, ఉపాధ్యాయులు మహేశ్వర్, లక్ష్మీ, యాదమ్మ లు కోరారు. పాఠశాల గేటు వద్ద నిల్వ ఉంటున్న వరద నీరు ఆవరణలోకి వస్తుందని, ఇలాగే జరిగితే విద్యార్థులు అనారోగ్యాల బారిన పడే ప్రమాద ముందని గుర్తు చేస్తున్నారు. వాష్ రూమ్లు వద్దకు వెళ్లాలన్నా, తరగతి గది నుంచి బయటకు రావాలన్నా రాలేని పరిస్థితి నెలకొందన్నారు. స్థానిక ప్రజా ప్రతినిధులు మా పాఠశాల ను సందర్శించి తమకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు.



రాజేంద్రనగర్ తాలూకా ఉద్యోగ సంఘాల జేఏసీ చైర్మన్ ఎం శ్రీనివాస్ యాదవ్ ను సన్మానిస్తున్న చిన్ననాటి మిత్రులు

## ఉద్యోగ సంఘం నేతకు ఘన సన్మానం

బుద్వేల్, జూన్ 13(ప్రభాత ఉదయం) : పాఠశాల స్థాయి నుంచే నాయకత్వ లక్షణాలు ఉన్న శ్రీనివాస్ యాదవ్ ఉద్యోగ సంఘాల జేఏసీ చైర్మన్ గా ఎదగడం సంతోషకరమని ఆయనతో పాటు కలిసి చదువుకున్న చిన్ననాటి మిత్రులు, బీజేపీ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి వై శ్రీధర్, కాంగ్రెస్ పార్టీ రాజేంద్రనగర్ నియోజకవర్గం నాయకుడు బి. వేణుగోపాల్ లు అన్నారు. రాజేంద్ర నగర్ తాలూకా ఉద్యోగ సంఘాల జేఏసీ చైర్మన్ గా ఎన్నికైన ఎం శ్రీనివాస్ యాదవ్ ను గురువారం రాత్రి భవానీ కాలనీ కమ్యూనిటీ హాల్ లో తనతో పాటు చదువుకున్న మిత్రులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో అగ్రికల్చరల్ ఎక్స్ టెన్షన్ ఆఫీసర్ గా పనిచేస్తున్న ఎం శ్రీనివాస్ యాదవ్ మూడు పర్యాయాలు వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉద్యోగ సంఘానికి అధ్యక్షునిగా ఎన్నిక కావడం ఎంతో గొప్ప విషయం అన్నారు. ఆయన భవాని కాలనీ సంక్షేమ సంఘానికి అధ్యక్షుడు గా కూడా కొనసాగుతుండడం హర్షించ దగ్గ విషయం అన్నారు. శ్రీనివాస్ యాదవ్ పట్టుదల కలిగిన వ్యక్తి అని కొనియాడారు. అనుకున్నది సాధించడానికి చక్కటి ప్రణాళికలు వేసి ముందుకు సాగే నైపుణ్యం ఉన్న నాయకుడు అని గుర్తు చేసుకున్నారు. శ్రీనివాస్ యాదవ్ భవిష్యత్తులో రాజకీయ నాయకుడిగా ఎదగాలని భగవంతుని ప్రార్థించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ యాదవ్ ను శాలువాలు , పూలమాలలతో ఘనంగా సన్మానించి మిఠాయిలు తినిపించారు. సన్మాన కార్యక్రమంలో 1984, 85లో శ్రీనివాస్ యాదవ్ తో కలిసి 10వ తరగతి చదువుకున్న మిత్రులు పి జనార్ధన్ రెడ్డి , ఎం .రాంబాబు యాదవ్, సామ సుమన్ రెడ్డి, రవీందర్ షిండే, బి శంకు స్వామి, ఎన్ . బాబు రాజ్, అప్పారెడ్డిగూడెం భీమయ్య, మంజూర్ అహ్మద్, సత్యనారాయణ, నరసింహ రెడ్డి, కె.విజయ్ కుమార్, బి ఆంజనేయులు, సుధాకర్ గౌడ్, బి శివ కుమార్ లతో పాటు భవాని కాలనీ సంక్షేమ సంఘం కార్య నిర్వాహక కార్యదర్శి భాషా, రాజేంద్రనగర్ కు చెందిన యాదగిరి లు పాల్గొన్నారు.

## రాజేంద్రనగర్ ఎన్ఐఆర్డీపీఆర్‌లో బీహార్ గ్రామ పంచాయతీల అధ్యక్షులకు శిక్షణ కార్యక్రమం

బుద్వేల్, జూన్13(ప్రభాత ఉదయం): దేశ వ్యాప్తంగా ఉన్న గ్రామ పంచాయతీలను బలోపేతం చేయడానికి రాజేంద్రనగర్ లోని జాతీయ గ్రామీణాభివృద్ధి పంచాయతీరాజ్ (ఎన్ఐఆర్డీపీఆర్) లో శిక్షణ కార్యక్రమాలను చేపడుతున్నామని ఆ సంస్థ పంచాయతీరాజ్, వికేం ద్రీకృత ప్రణాళిక, సామాజిక సేవల కేంద్రం విభాగానికి చెందిన డాక్టర్ అంజన్ కుమార్ భాంజా అన్నారు. బీహార్ ప్రభుత్వ గ్రామ పంచాయతీలకు చెందిన 89 మంది గ్రామ పంచాయతీల అధ్యక్షులు, బీహార్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ అండ్ రూరల్ డెవలప్మెంట్ (బీపార్డ్) నుంచి వచ్చిన ముగ్గురు యువ నిపుణులు ఈ శిక్షణ లో పాల్గొన్నారు. మూడు రోజుల పాటు ఈ శిక్షణ కార్యక్రమం నిర్వహించనున్నారు. గ్రామ పంచాయతీల అభివృద్ధి కోసం తీసుకోవల్సిన జాగ్రత్తలపై ఈ శిక్షణ కార్యక్రమంలో



శిక్షణకు హాజరైన బీహార్ గ్రామ పంచాయతీ ల అధ్యక్షులు

అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. వాటర్ షెడ్ మేనేజ్మెంట్, పునరుత్పత్తి శక్తి వినియోగం, వికేంద్రీకృత ప్రణాళిక వంటి వాటిలో శిక్షణ చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో బాగంగా తెలంగాణలోని తుఫ్రాన్ మం కలంలోని మలా పూర్ గ్రాను పంచాయతీ శంషాబాద్ మండలం లోని ముచ్చింతల్ నర్కూడ గ్రామ పంచాయతీలు, ఆంధ్రప్రదేశ్ నంద్యాల లోని పాండురంగాపురం, కర్నూల్ జిల్లాలోని పెద్ద టేకూరు, పసుపుల గ్రామ పంచాతీయలలో చేపడుతున్న కార్యక్రమాల గురించి అవగాహన కల్పించి చైతన్యం చేయడం జరుగుతుందన్నారు. తెలంగాణ ప్రభుత్వం పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎన్ఐఆర్డీపీఆర్ ప్రతినిధులు తెలిపారు. కార్యక్రమంలో ఎన్ఎ[illegible]పీఆర్ కు చెందిన డాక్టర్ చిన్ని దొరై, డాక్టర్ ప్రత్యూష్ పట్నాయక్. డాక్టర్ అరుణ జయమణి. అజిత్ కుమార్ సింగ్, కద్తాల్ గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ జి.లక్ష్మీనర్సిహ్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ బడుల్లో చిన్నారులను చేర్పించండి

బుద్వేల్, జూన్ 13(ప్రభాత ఉదయం) : లక్ష్మీగూడ వాంబే కాలనీ లో గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఒకటవ తరగతి నుంచి 5వ తరగతి వరకు ఇంగ్లీష్ మీడియంలో విధ్యాబోజన జరుగుతుందని తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలో తమ చిన్నారులను చేర్పిం చాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోవర్ధన్ తెలిపారు. పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనివాస్రెడ్డి, తిరుపతయ్య, మారధ్వతి, మంజుల, మదహర్, స్థానిక ఆంగన్ వాడీ టీచర్లు చం ద్రకళ, సాయి ప్రసన్న, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ అండాలు తో కలసి శుక్రవారం బడిబాట కార్యక్రమంలో భాగంగా ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలలో ఉచిత నోటు, పాఠ్య పుస్తకాలు ఇవ్వడంతో పాటు మద్యాహ్నం భోజనం పెట్టడం జరుగుతుందన్నారు. ఎలాంటి ఫీజు లేకుండ ఇంగ్లీష్ లో విద్యాబోధన ఉంటుందన్నారు. అనుభవజ్ఞులైన ఉపాద్యాయులచే చిన్నారులను తీర్చిదిద్దడం జరుగుందన్నారు.



లక్ష్మిగూడ వాంబే కాలనిలో గల ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు, ఉపాద్యాయులు



మొక్కలు నాటుతున్న అంగన్వాడీ టీచర్లు

### అంగన్వాడీ కేంద్రాలకు తమ చిన్నారులను పంపించండి

సంవత్సరం నుంచి మూడు సంవత్సరాల లోపు చిన్నారులను లక్ష్మీగూడ లో గల అంగన్వాడీ కేం ద్రాలకు పంపించాలని అంగన్వాడీ టీచర్లు చంద్రకళ, సాయి ప్రసన్న లు కోరారు. అంగన్వాడీ కేంద్రాలలో చిన్నారులను తీర్చిదిద్దడానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు. అంతేకాకుండ వారికి పౌష్టికాహారాన్ని కూడా అందజేయడం జరుగుతుందన్నారు. అంగన్వాడీ కేంద్రాలకు వచ్చే చిన్నారులకు ప్రతి రోజు గ్రుడ్డు, పప్పు అన్నం పెట్టడం జరుగుతుందన్నారు. ఏడు నెలల నుంచి మూడు సంవత్సరాల లోపు చిన్నారులకు బాలామృతం తో పాటు నెలకు 16 గుడ్లు ఇసా మన్నారు. బాలింతలకు, గర్భిణీలకు రోజుకు ఒక గుడ్డు, 200 గ్రాముల పాలు, అన్నం వండి పెట్టడం జరుగుతుందన్నారు. ఇంత చక్కటి అవకాశం కల్పిస్తున్న అంగన్వాడీ కేంద్రాల సేవలను అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో స్థానిక నాయకురాలు లక్ష్మమ్మ. అంగన్వాడీ ఆయా మహానంద తదితరులు పాల్గొన్నారు.

## రైతే రాజు.. విత్తనంతోనూ, భూమితోనూ ఒక్కటైన

# అన్నదాతకు చట్టబద్ధ రక్షణ, భరోసా

### రాష్ట్ర వ్యవసాయ,రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ ఎం.కోదండరెడ్డి




రైతులను ఉద్దేశించి మాట్లాడుతున్న వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ ఎం.కోదండరెడ్డి



కార్యక్రమంలో పాల్గొన్న రైతులు

గద్వాల జిల్లా ప్రతినిధి, జూన్ 13(ప్రభాత ఉదయం)రైతులు ఎదుర్కొంటున్న పత్తి విత్తనాల సమస్యలకు శాశ్వత పరిష్కారంగా,కంపెనీలపై నియంత్రణతో పాటు రైతుల హక్కులను బలపరిచే కొత్త విత్తన చట్టం త్వరలో అమలులోకి రానుందని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ,రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ ఎం.కోదండరెడ్డి అన్నారు.శుక్రవారం కలెక్టరేట్ ఐడిఓసి సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ అధ్యక్షతన విత్తన పత్తి పంటకు సంబంధించి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను చర్చించేందుకు, సమస్య పరిష్కారానికి అభిప్రాయ సేకరణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు, రైతుల ప్రతినిధులు, సీడ్ ఆర్గనైజర్స్, కంపెనీల ప్రతినిధులు వారి వారి అభిప్రాయాలు కమిషన్ కు వివరించారు.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ ఎం.కోదండరెడ్డి మాట్లాడుతూ... జిల్లాలో రైతులు శ్రమతో సాగు చేస్తున్న పత్తి పంట దేశీయంగా మాత్రమే కాకుండా చైనా వంటి దేశాలకు పోటీ ఇవ్వగల స్థాయిలో ఉందని, ఇది రాష్ట్ర గర్వకారణమని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేసేందుకు పలు పథకాలు, కొత్త విధానాలను అమలుచేస్తుండటం రైతుల సంక్షేమానికి నిదర్శనమని అన్నారు. గద్వాలలో పత్తి విత్తనాల సమస్యలు తీవ్రంగా ఉండటంతో, కమిషన్ క్షేత్రస్థాయిలో పరిశీలించి రైతుల సమస్యలు నేరుగా తెలుసుకోవడానికి ఈ సమావేశాన్ని నిర్వహించినట్లు తెలిపారు. రైతులు పత్తి విత్తనాలు ఫెయిల్,అధిక వడ్డీ రేట్లతో అప్పుల్లో కూరుకుపోతూ ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి తీవ్రంగా బాధించేదిగా ఉందని తెలిపారు. రైతుల శాశ్వత రక్షణ కోసం కొత్త విత్తన చట్టాన్ని ప్రభుత్వం 15%-%20 రోజుల్లో తీసుకురాబోతుందని, ఇది విత్తన కంపెనీలపై నియంత్రణతో పాటు రైతుల హక్కులకు రక్షణ కల్పించనుందని చెప్పారు. గతంలో ధరణి చట్టం వల్ల భూముల సమస్యలతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్న నేపథ్యంలో, నూతనంగా ఏర్పడిన ప్రభుత్వం భూభారతి చట్టం ద్వారా వాటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకువచ్చిందని, ఇదే విధంగా విత్తన చట్టం కూడా రైతులకు మేలు చేసే విధంగా రూపొందించబడుతోందని తెలిపారు. వ్యవసాయ రంగంలో మహిళలకు



ఎదురుపడుతున్న సమస్యలను కూడా పరిగణలోకి తీసుకుంటామని, మహిళ రైతులకు ఎటువంటి అన్యాయం జరగకుండా అన్ని విధాలుగా న్యాయం చేస్తామని అన్నారు. ములుగు జిల్లాలో మొక్కజొన్న సమస్యపై కమిషన్ స్పందించి న్యాయం చేసిందని గుర్తుచేశారు. గద్వాలలో విత్తనాల నాణ్యత, సరఫరా, కంపెనీల బాధ్యతపై స్పష్టత ఉండేందుకు రైతులకు మధ్యవర్తులతో సంబంధం లేకుండా నేరుగా కంపెనీలతో సంబంధం పెట్టుకునే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. వడ్డీ వ్యాపారం చేసే మనీ లెండర్లు లైసెన్స్‌తో పాటు ఆర్బీఐ నిబంధనల మేరకు వ్యవహరించాలని,లావాదేవీలపై కాలానుగుణంగా ఆడిట్ జరపాలని అధికారులను ఆదేశించారు. అన్నదాతే దేశానికి వెన్నెముక అని, రైతే రాజు అనే సత్యాన్ని గుర్తుపెట్టుకొని ప్రభుత్వం ఎల్లప్పుడూ రైతులకు అండగా నిలుస్తుందని తెలిపారు.కమిటీ సభ్యులు కెవి నర్సింహా రెడ్డి మాట్లాడుతూ, సీడ్ పత్తి విషయంలో ఆర్గనైజర్లపై రైతులకు నమ్మకం లేకపోవడం వల్ల అందరికీ నష్టం జరుగుతుందని అన్నారు. ఆర్గనైజర్లు జాగ్రత్తగా వ్యవహరించాలని సూచిస్తూ, త్వరలోనే కొత్త చట్టం ద్వారా ఈ సమస్యలకు శాశ్వత పరిష్కారం అందుబాటులోకి వస్తుందని చెప్పారు.కమిటీ సభ్యులు సునీల్ కుమార్ మాట్లాడుతూ... 2005 లో ఏర్పాటు చేసిన ఒప్పంద వ్యవసాయ చట్టం ప్రకారం ముందుకు వెళ్లాలన్నారు. రైతుకు నష్టం వాటిల్లినప్పుడు కంపెనీ భరించాల్సిన రిస్కును రైతులు భరించడం ఇబ్బందికరంగా ఏర్పడిందన్నారు. భూమి హక్కు ప్రతి ఒక్కరికి తెలుసుండాల్సిన అవసరం ఉందన్నారు.దేశంలో 60%-%70% ప్రజలు వ్యవసాయంపై ఆధారపడగా,దానికి సంబంధించి 50కి పైగా చట్టాలు ఉన్నాయని, వాటిపై రైతులు అవగాహన పెంచుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం భూమి,విత్తనం, మార్కెట్ రంగాల్లో అభివృద్ధి కోసం కొత్త చట్టాలు తీసుకొచ్చి రైతులకు మేలు చేకూరుస్తుందని తెలిపారు. ఇప్పటికే భూభారతి చట్టం అమల్లోకి వచ్చినట్లే, విత్తన చట్టం కూడా త్వరలో అమలులోకి వస్తుందని అన్నారు.జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ మాట్లాడుతూ, రైతుల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపడం జరుగుతుందన్నారు. రైతుల అభిప్రాయాలను తెలుసుకున్న విధంగా పరిష్కరించే దిశగా ప్రభుత్వం సమగ్ర చర్యలు తీసుకుంటుందని వెల్లడించారు. జిల్లాలో పత్తి విత్తనాలే ప్రధాన ఆదాయ మార్గం కావడంతో సుమారు 30 వేల ఎకరాల్లో సాగు కొనసాగుతూ 40 వేల మంది రైతులు విత్తన ఉత్పత్తి చేస్తున్నారని తెలిపారు.
అందుకే ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం కొత్త విధానాలు, చట్టాలు రూపొందించే పనిలో ఉన్నదని తెలిపారు.రైతుల నుంచి సూచనలు స్వీకరించి,వాటిని పాలసీ మేకింగ్‌లో భాగంగా తీసుకుంటామని పేర్కొన్నారు. జిల్లాలో విత్తనాల సమస్యలపై పూర్తి అవగాహనతో సమీక్ష చేసి, క్రమపద్ధతిలో తీసుకెళ్లే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.కంపెనీల నుంచి స్పష్టమైన డేటాను సేకరించి, ఫెయిల్యూర్ అయిన విత్తనాలపై పూర్తి నివేదిక సమర్పిస్తామని తెలిపారు. మనీ లెండింగ్ యాక్ట్, ఒప్పందాలపై స్పష్టత కోసం ఎస్ఓపీ తయారుచేసి తగిన చర్యలు తీసుకుంటామని, రైతుల శ్రేయస్సే లక్ష్యంగా అన్ని విధాలుగా కృషి చేస్తామని అన్నారు. అనంతరం కమిషన్ చైర్మన్ వివిధ సమస్యలపై బాధితుల సమస్యల పరిష్కారంపై వినతి పత్రాలను సేకరించారు.అంతకు ముందు పుటాన్‌పల్లి గ్రామంలో పత్తి విత్తనాల పంటలపై క్షేత్రస్థాయిలో పరిశీలించి, రైతులను నేరుగా కలుసుకుని వారి సమస్యలను తెలుసుకున్నారు.ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ, ఆర్డీఓ అలివేలు,కమిటీ సభ్యులు రాములు నాయక్, సునీల్ కుమార్, రాంరెడ్డి గోపాల్ రెడ్డి, గడుగు గంగాధర్, కేవీ.నర్సింహా రెడ్డి ,మారికంటి భవాని, అలంపూర్ మాజీ శాసన సభ్యులు సంపత్ కుమార్,జిల్లా వ్యవసాయ అధికారి సక్రియ నాయక్, జిల్లా అధికారులు, సీడ్ పత్తి ఆర్గనైజర్లు, కంపెనీ ప్రతినిధులు, రైతులు, రైతు సంఘాలు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# కంపెనీలు, ఆర్గనైజర్లు చేస్తున్న మోసాలను అరికట్టాలి

### విత్తనపత్తి రైతులపై జరుగుతున్న అక్రమాలు,దోపిడీలపై చర్యలు తీసుకోవాలి...

### రాష్ట్ర వ్యవసాయ మరియు రైతు కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డికి రైతులతో కలిసి వినతిపత్రం అందజేసిన...ఎన్ హెచ్ పి ఎస్ జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్



గద్వాల జిల్లా ప్రతినిధి, జూన్ 13(ప్రభాత ఉదయం)జిల్లాలో పత్తి రైతులపై జరుగుతున్న అక్రమాలు మరియు దోపిడీలపై చర్యలు తీసుకోని రైతులకు న్యాయం చేయాలని రాష్ట్ర వ్యవసాయ మరియు రైతు కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి కి శుక్రవారం నడిగడ్డ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్ రైతులతో కలిసి వినతిపత్రం అందజేసి రైతుల సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా రంజిత్ కుమార్ మాట్లాడుతూ.... జిల్లాలో సుమారు 40వేల మంది రైతులు, 30వేల ఎకరాలకు పైగా, విత్తన పత్తిని సాగుచేస్తూ రాష్ట్రంలోనే గద్వాల ప్రాంతం విత్తన భాండాగారంగా ప్రసిద్ధి చెందిన కేంద్రమని అన్నారు. సుమారు 20 కు పైగా కంపెనీలు రైతులతో విత్తనపత్తిని సాగు చేయిస్తున్నాయి. అయితే సదరు కంపెనీలు ఫౌండేషన్ సీడు ను నేరుగా రైతులకు ఇచ్చి సాగు చేయించకుండా మధ్యవర్తులను (ఆర్గనైజర్లు) ను నియమించుకుని వారి ద్వారా రైతులతో విత్తనపత్తిని పండిస్తున్నాయని, ఈ క్రమంలోనే ఆర్గనైజర్లుగా పిలవబడే మధ్యవర్తులు రైతులను పలు రకాలుగా అన్యాయంగా దోపిడీకి గురి చేస్తూ పలు రకాల మోసాలకు పాల్పడుతున్నారని తెలిపారు. ప్యాకెట్ పై ఇచ్చిన రేటు నుండి కమిషన్ పేరిట, తరుగుదల పేరిట, వడ్డీల రూపంగా, జీఓటి (గ్రో అవుట్ టెస్ట్) పేరిట రైతులను దోపిడీకి గురి చేస్తూ,పంట కాలం కలుపుకొని సుమారు 16 నెలల వరకు రైతులకు విత్తనపత్తిపై అమౌంటు ఇవ్వకుండా అప్పటిదాకా పంటపై ఇచ్చిన అడ్వాన్స్ కు వడ్డీలను రైతుల నుండి ముక్కు పిండి వసూలు చేయడం అన్యాయమన్నారు.
రైతులు ఆయా కంపెనీల ఫౌండేషన్ సీడ్ ను ఆర్గనైజర్ల ద్వారా తీసుకుని జూన్ మొదటి వారంలో పంటను వేస్తే సుమారు ఆరు నెలల తర్వాత డిసెంబర్లో చేతికి వచ్చిన పంటను నేరుగా కంపెనీలకు కాకుండా ఆర్గనైజర్ల చేతిలోకి అనగా సీడ్ ప్రాసెసింగ్ ఫ్యాక్టరీలో అప్పచెబుతున్నారని ఆరోపించారు. అక్కడ జిన్నింగ్ ప్రక్రియ నిర్వహించి కేజీ విత్తనాలను పాకెట్లు గా చేసి కంపెనీలకు పంపగా ఆయా కంపెనీలు %+ూ% (గ్రో అవుట్ టెస్ట్) ప్రక్రియను నిర్వహించి జీఓటి ఫలితాల్లో ఆయా కంపెనీల నిర్దేశిత ఉత్తీర్ణత శాతం ప్రకారం పాస్ అయినా రైతులకు పేమెంట్ ఇవ్వకుండా మోసం చేస్తున్నారని ఆరోపించారు. వాస్తవానికి జీఓటి పరీక్షను నిర్వహించడానికి సుమారు రెండు నెలల కంటే ఎక్కువ సమయం పట్టదు,కానీ ఆర్గనైజర్లు జీఓటి ఫలితాలను వెల్లడించకుండా,వచ్చే పంటకాలం జూన్ వరకు నగదును చెల్లింపులు చేయకుండా, అప్పటిదాకా పంటపై ఇచ్చిన అడ్వాన్స్ కు వడ్డీల రూపంలో వసూలు చేస్తూ రైతులను అనేక రకాలుగా దోపిడీ చేసి మోసానికి గురి చేస్తున్నారని తెలిపారు. రైతులను అనేక రకాలుగా ఇబ్బందుల గురిచేసి భూములను బలవంతంగా లాక్కొని వారి పేరిట రిజిస్ట్రేషన్లు చేసుకుని దౌర్జన్యం చేస్తున్నారని అన్నారు. కంపెనీ మరియు ఆర్గనైజర్లు చేస్తున్న దోపిడీ మోసాలపై చర్యలు తీసుకొని రైతులకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ బుచ్చిబాబు, జిల్లా కార్యదర్శి లవన్న,జిల్లా నాయకులు రంగస్వామి, ధరూర్,మల్దకల్,గట్టు మండలాల అధ్యక్షులు నెట్టెంపాడు గోవిందు,విష్ణు,బలరాం నాయుడు, మండల ఉపాధ్యక్షులు ప్రేమ్ రాజ్, నజుముల్లా, అడివి ఆంజనేయులు, మునెప్ప,దయాకర్, కార్యదర్శులు కృష్ణ,రాము, నాయకులు మీసాల కిస్టన్న,అవనిశ్రీ, చిన్న రాముడు, అమరేష్, గోపాల్,జమ్మన్న, భూపతి నాయుడు, రఘుపతి, వెంకటేష్, ఆశన్న, అంజి, కె.పి. రామకృష్ణ, సామియేల్, గజేంద్ర, వీరితో పాటుగా రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



డిసిసి కార్యదర్శి బిక్షపతిని పరామర్శిస్తున్న పాలకుర్తి నియోజక వర్గ ఇంచార్జీ ఝాన్సీ రాజేందర్ రెడ్డి

# రోడ్డు ప్రమాదంలో గాయపడిన డీసీసీ కార్యదర్శి ధర్మారపు బిక్షపతి

### - పరామర్శించిన టీపీసీసీ ఉపాధ్యక్షురాలు, పాలకుర్తి నియోజక వర్గ ఇంచార్జీ ఝాన్సీ రాజేందర్ రెడ్డి

జనగామ, జూన్ 13 (ప్రభాత ఉదయం): జిల్లాలోని కొడకండ్ల మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ జనగామ జిల్లా (డీసీసీ) కార్యదర్శి ధర్మారపు భిక్షపతి కొడకండ్ల మండల కేంద్రంలో గురువారం రోడ్డు ప్రమాదం లో గాయపడ్డాడు. వెంటనే హన్మకొండలోని శ్రీనివాస పినకిల్ హాస్పిటల్లో చికిత్స పొందుతున్న సంగతి తెలుసుకున్న టీపీసీసీ ఉపాధ్యక్షురాలు, పాలకుర్తి నియోజక వర్గ ఇంచార్జీ ఝాన్సి రాజేందర్ రెడ్డి గురువారం రాత్రి ఆసుపత్రికి వెళ్లి భిక్షపతిని పరామర్శించారు. ఈ సందర్భంగా ఝాన్సీ రెడ్డి బాధితుడి ఆరోగ్య పరిస్థితిని వైద్యులతో మాట్లాడి విచారించి, అతనికి మెరుగైన వైద్య సేవలు అందేలా చూడాలని సూచించారు. భిక్షపతి కుటుంబ సభ్యులకు ధైర్యం చెబుతూ ఎటువంటి అవసరమైనా తక్షణమే సహాయం అందిస్తామని అ కుటుంబానికి భరోసా కల్పించారు.

## ఎస్సీ న్యాయవాద పట్టభద్రులకు స్కాలర్షిప్ దరఖాస్తులకు ఆహ్వానం

జనగామ, జూన్ 13 (ప్రభాత ఉదయం): జిల్లా లోని ఎస్సీ న్యాయవాద పట్టభద్రులకు 2025-26 సంవత్సరానికి గాను వృత్తిలో శిక్షణ పొందుటకు గాను కొత్తగా న్యాయవాద పట్టా పొందిన ఎస్సీ విద్యార్థిని విద్యార్థుల నుండి స్కాలర్షిప్ కొరకు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి అధికారి డాక్టర్ విక్రమ్ శుక్రవారం ఒక ప్రకటన లో తెలిపారు.దరఖాస్తు చేసుకునే విద్యార్థిని విద్యార్థులు సంవత్సరపు ఆదాయం 2 మించకుండా ఉండాలని మొదటి సంవత్సరంలో డిజిటల్ బుక్స్ కంప్యూటర్ డ్రెస్సెస్ కొనుగోలు చేసుకొనుటకు 50 వేలు, శిక్షణ కాలంలో తదనంతరం ప్రతి నెలకు 3 వేలు ఇవ్వడం జరుగుతుందన్నారు. అర్హులైన విద్యార్థిని విద్యార్థులు శిక్షణ పొందుటకు http://telanganaepass. Cgg.gov.in వెబ్సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని దరఖాస్తులు స్వీకరించుటకు చివరి తేదీ 2025 జులై, 31 అని తెలిపారు.



చిన్నారులకు పుస్తకాలు పంపిణీ చేస్తున్న మండల విద్యాధికారి వెంకటేశ్వరరావు

## ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఘనంగా సామూహిక అక్షరాభ్యాసం

గద్వాల జిల్లా ప్రతినిధి, జూన్ 13(ప్రభాత ఉదయం)ప్రభుత్వ బడులలో ప్రైవేటుకు దీటుగా విద్యాబోధన ఉంటుందని, తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ బడులలో చేర్పించాలని కేటిదొడ్డి ఎంఈఓ వెంకటేశ్వర్ రావు అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ బడిబాటలో భాగంగా శుక్రవారం కేటిదొడ్డిలోని ఎంపీహెచ్ఎస్, గువ్వలదిన్నె యూపిఎస్, వాగుతండా, నందిన్నె గ్రామాలలోని ప్రభుత్వ పాఠశాలలలో సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాన్ని కేటిదొడ్డి మండల విద్యాధికారి వెంకటేశ్వర్ రావు ఆద్వర్యంలో నిర్వహించారు. అధికారులు, ఉపాధ్యాయులు చిన్నారుల చేత అక్షరాలు దిద్దించారు. అనంతరం పాఠశాలలోని విద్యార్థులకు ఉచిత పుస్తకాలు, ఏక రూప దుస్తులు, నోట్ పుస్తకాలు పంపిణి చేశారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా నూతన విద్యార్థులకు అడ్మిషన్ ప్రక్రియ పరిశీలించారు. అనంతరం కేటిదొడ్డి మండల కేంద్రంలోని మహిళా సమాఖ్య కార్యాలయం నందు స్టిచ్చింగ్ చేసిన బట్టలను పరిశీలించారు. ఏక రూప దుస్తులు స్టిచ్చింగ్ త్వరగా పూర్తి చేసి సకాలంలో అన్నీ పాఠశాలలకు అందించాలని ఏపీఎం గోపాల్ కు సూచించారు. ఈ సందర్భంగా ఎంఈఓ తల్లిదండ్రులకు బడి ప్రాముఖ్యతను వివరించారు. పాఠశాల ప్రాంగణాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఉపాధ్యాయులు సమయపాలన పాటించి విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల హెచ్ఎంలు, ఉపాధ్యాయులు సీఆర్పీ లు పాపయ్య, యుగేందర్, శివరాజు గ్రామస్తులు పాల్గొన్నారు.

## సర్కార్ బడిలో చదువులు మీ పిల్లల జీవితంలో వెలుగులు!

### ధరూర్ మండల విద్యాధికారి రవీంద్రబాబు

గద్వాల జిల్లా ప్రతినిధి, జూన్ 13(ప్రభాత ఉదయం)ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ధరూర్ మండలం జాంపల్లి ఎంపీపీఎస్ పాఠశాలలో ఏంఈఓ రవీంద్రబాబు ఆధ్వర్యంలో సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించారు. చిన్నారుల చేత అక్షరాభ్యాసం చేయించారు. అనంతరం విద్యార్థులకు పాఠ్యపుస్తకాల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం రేవతి, అంగన్వాడీ టీచర్ సిబ్బంది, చిన్నారులు, విద్యార్థులు, పాల్గొన్నారు.



# 2 కోట్ల 20 లక్షల రూపాయలతో
# రోడ్లకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే నాగరాజు

**25 లక్షలు నిధులతో నిర్మించిన సోమారం గ్రామపంచాయతీ నూతన భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే**

**ఇందిరా మహిళల లబ్ధిదారులు భూమి పూజ కార్యక్రమం లో పాల్గొన్న ఎమ్మెల్యే**

**అంగన్వాడీ పిల్లల చేత సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించిన ఎమ్మెల్యే**

**గిరిజన అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది**





వరంగల్ జూన్ 13, (ప్రభాత ఉదయం బ్యూరో): పేదవాడి సొంతింటి కల సాకారం చేయడమే లక్ష్యంగా అహర్నిశలు కృషి చేస్తూ సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో వర్ధన్నపేట నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు వెళుతున్న తరుణంలో వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం పరిధిలోని అనంతారం, గోపనపల్లి కొంకపాక ఏనుగల్లు సోమారం , గోరుగుట్ట తండా, మంగవాళ్య తండా, బూరుగుమళ్ళా, నారాయణపురం, రోల్లకల్, వడ్లకొండ గ్రామాలలో వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు సుడిగాలి పర్యటన చేశారు. ఈ సందర్భంగాఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇందిరమ్మ హౌసింగ్ పథకం పునఃప్రారంభమవడం ద్వారా నిజమైన పేదలకి ప్రభుత్వం ఆశ కలిగించగలిగింది. గృహం అనేది కేవలం గదుల సముదాయం కాదనీ, గౌరవంతో జీవించే హక్కు అని ఎమ్మెల్యే అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు నిరుపేద కుటుంబాలకు ఇంటి కలను నిజం చేయడం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడిగా పనిచేస్తోంది. ఒక్కో ఇంటికీ రూ.5 లక్షల వరకు మంజూరు చేస్తూ, నిర్మాణ నాణ్యతపై పూర్తి పర్యవేక్షణ ఉండేలా చర్యలు తీసుకుంటున్నాం అని వెల్లడించారు. తెలంగాణలో ఇల్లు లేని ఒక్క పేదవాడు ఉండకూడదన్నదే మా లక్ష్యం. పేదల కలల మీద చలించని గత ప్రభుత్వాలకు భిన్నంగా, మేము వాగ్దానాలు నెరవేర్చే పాలన అందిస్తున్నాం అని ఎమ్మెల్యే ప్రకటించారు. సోమవారం గ్రామంలో సుమారు 25 లక్షల రూపాయల నిధులతో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. కొంకపాక, సోమారం గ్రామ ప్రభుత్వ పాఠశాల పరిధిలోని అంగన్వాడి పాఠశాలలో అంగన్వాడి విద్యార్థుల చేత సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. పర్వతగిరి మండల పరిధిలోని సోమారం గ్రామపంచాయతీ భవనం నుండి చెరువు ముందు తండా వరకు, సోమారం నుంచి జగ్గు తండా ఎస్ ఆర్ ఎస్ పి కెనాల్ వరకు రహదారి అభివృద్ధి పనులకు ఎస్ టి ఎస్ డి ఎఫ్ నిధుల ద్వారా రూ.2 కోట్ల 20 లక్షలతో శంకుస్థాపన చేశారు. గిరిజనులు, పల్లెలోని ప్రజల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేకంగా కృషి చేస్తోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టిలో పల్లెల అభివృద్ధి అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశం అని అన్నారు. ఆయనే ఇచ్చిన మార్గదర్శకాల్లో భాగంగా ఈ రహదారి పనులకు నిధులు మంజూరు అయ్యాయన్నారు. ప్రజలకు మెరుగైన రవాణా, ఆరోగ్యం, విద్యా సదుపాయాలు అందించాలన్నదే ప్రభుత్వ ధ్యేయం అని ఎమ్మెల్యే నాగరాజు పేర్కొన్నారు. గిరిజనుల జీవన ప్రమాణాలు మెరుగుపర్చడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని అన్నారు. మారుమూల తండాల్లోని ప్రజలకు పునాదిరహిత రహదారులు, మౌలిక వసతుల కల్పన త్వరితగతిన జరుగుతుంది. సోమారం తండాకు కొత్త రహదారి నిర్మాణం ద్వారా స్థానికులకు మెరుగైన రవాణా సౌకర్యం, వైద్య-విద్యా సేవలకు వేగవంతమైన చేరిక సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఇది కేవలం ఓ రోడ్డే కాదు %-% ఇది అభివృద్ధి దిశగా గిరిజన ప్రాంతాల నడక అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో వెనుకబడిన ప్రాంతాలకు న్యాయం జరుగుతోంది. త్వరితగతిన పనులు ప్రారంభించి, గ్రామస్థుల కలను నిజం చేస్తాం అని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా ఉపాధ్యక్షుడు పిన్నింటి అనిల్ రావు, వర్ధన్నపేట ఏఎంసీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య, మండలాధ్యక్షుడు జాటోతు శ్రీనివాస్ నాయక్, మహిళా నాయకులు తొర్రి పద్మా యాదవ్, మాసాని సువార్త, ఎంపీడీవో శంకర్ నాయక్, ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మరియు లబ్ధిదారులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## తొర్రూరు పెద్దచేరువులో మినీ ట్యాంక్‌బండ్ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి


జనగామ, జూన్ 13 ( ప్రభాత ఉదయం): జిల్లా లోని పాలకుర్తి నియోజకవర్గం తొర్రురు పట్టణంలో ఉన్న పెద్దచేరువు మినీ ట్యాంక్‌బండ్ పనులను పాలకుర్తి శాసనసభ్యురాలు యశస్విని రెడ్డి పరిశీలించారు. పట్టణ నాయకులతో కలిసి పనుల పురోగతిని సమీక్షించి అవసరమైన మార్పులు, సూచనలు అందజేశారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ.. పెద్దచేరువును మినీ ట్యాంక్‌బండ్‌గా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం నిధులను మంజూరు చేసిందని. ఈ ప్రాజెక్టు పూర్తయితే, ఇది పట్టణ ప్రజలకు విశ్రాంతి స్థలంగా మారడంతో పాటు, పర్యాటకానికి దోహదపడుతుందని. పనులు నాణ్యతతో, వేగంగా పూర్తి చేయాలనీ అధికారులకు అదేశాలు ఇచ్చారు. తొర్రూరు అభివృద్ధి నాకు ప్రాధాన్యత. అందుకు భాగంగా ఈ ట్యాంక్‌బండ్ అభివృద్ధి పనులు చేపట్టాం. ప్రజలకు పర్యావరణ పరిరక్షణతో కూడిన విశ్రాంతి వాతావరణాన్ని అందించడమే లక్ష్యం. అని అన్నారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు వారితో కలిసి పరిశీలనలో పాల్గొన్నారు. స్థానికులు ఈ అభివృద్ధి కార్యక్రమంపై హర్షం వ్యక్తం చేశారు.



## ఐదేండ్లలోపు చిన్నారులను అంగన్వాడిలో చేర్పించాలి

చెన్నూర్, జూన్ 13. (ప్రభాత ఉదయం) : చెన్నూరు ప్రాజెక్టులోని కిష్టంపేట సెక్టార్ కత్తర్ శాల గ్రామంలోని కత్తర్ శాల, సుబ్బరంపల్లి, 1, 2 అంగన్వాడి సెంటర్స్ కలిసి, ఐసిడిఎస్ కిష్టంపేట సెక్టర్ సూపర్వైజర్ మాధవి, ఆధ్వర్యంలో అమ్మ మాట-అంగన్వాడి బాట కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా, గవర్నమెంట్ స్కూల్ హెచ్‌ఎం చిన్నరాజం, శోభారాణి, పాల్గొన్నారు. ఐదేండ్లలోపు పిల్లలందరినీ, అంగన్వాడి కేంద్రలో చేర్పించాలని, ఐసిడీస్ సూపర్వైజర్ మాధవి తెలిపారు. ఈ సందర్భంగా అంగన్వాడీ సూపర్వైజర్ మాధవి మాట్లాడుతూ.. గర్భిణీలు, బాలింతలు, ఐదేండ్లలోపు పిల్లలు అంగన్వాడీ కేంద్రంలో పేర్లు నమోదు చేసుకోవాలని, తెలిపారు. అంగన్వాడి కేంద్రంలో పౌష్టికాహారం అందిస్తున్నట్లు తెలియజేసారు. చిన్నారులు ఎదుగుదల, మహిళల ఆరోగ్యానికి అంగన్వాడి కేంద్రాలు భరోసాగా నిలుస్తాయని పేరుకొన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు సరితా, సుమలత, లక్ష్మి, చిన్నారులు, మహిళలు, గర్భిణీలు, బాలింతలు, తదితరులు పాలుగోన్నారు.





వరంగల్ నగరపాలక కమిషనర్ గా పదవి బాధ్యతలు స్వీకరించిన చాహత్ బాజ్ పాయ్

## వరంగల్ నగర కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన చాహత్ బాజ్ పాయ్

వరంగల్ జూన్ 13, (ప్రభాత ఉదయం బ్యూరో): వరంగల్ నగర్ కమిషనర్ గా చాహత్ బాజ్ పాయ్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ గా పనిచేసి వరంగల్ కమిషనర్ గా రావడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు .త్వరలో గ్రేటర్ వరంగల్ కార్పొరేషన్ గురించి తెలుసుకుంటారని నగర అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. కమిషనర్ 2019 ఐఏఎస్ బ్యాచ్ చెందినదని ,మధ్యప్రదేశ్ చెందిన ఈమె ఏపీలోని నంద్యాల సబ్ కలెక్టర్ గా పనిచేశారు .అనంతరం తెలంగాణకు బదిలీపై వచ్చి ఐ టి డి ఏ ఉట్నూర్ ప్రాజెక్ట్ ఆఫీసర్గా పనిచేశారు . గత ఏడాది ఆగస్టు నుంచికరీంనగర్ నగర కమిషనర్ గా విధులు నిర్వహించారు. ఐఏఎస్ బదిలీలో భాగంగా గ్రేటర్ వరంగల్ కమిషనర్ గా బదిలీ అయ్యారు.



## వరంగల్ నగరంలో ఇద్దరు మహిళా అధికారులే!

**ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఇద్దరు మహిళా మంత్రులు ప్రాతినిధ్యం**

వరంగల్ జూన్ 13,( ప్రభాత ఉదయం బ్యూరో): హనుమకొండ జిల్లా గా ఏర్పడిన నాటి నుంచి ముగ్గురు మహిళా కలెక్టర్లను ప్రభుత్వం నియమించడం జరుగుతుంది. అందులో భాగంగా హనుమకొండ కలెక్టర్ గా ప్రావీణ్య, గ్రేటర్ వరంగల్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే బదిలీ అయిన విషయం తెలిసిందే. ప్రస్తుతం వీరి స్థానంలో ఇద్దరు మహిళ ఐఏఎస్ అధికారులను ప్రభుత్వం నియమించింది. స్నేహ శబరీష్ ను హనుమకొండ జిల్లా కలెక్టర్ గా ,సాహత్ వాజ్ పాయ్ ను వరంగల్ నగర పాలక సంస్థ కమిషనర్ గా ప్రభుత్వం పోస్టింగ్ ఇవ్వడం విశేషం. అలాగే ఉమ్మడి వరంగల్ జిల్లా నుండి ఇద్దరు మహిళా మంత్రులు ప్రాతినిధ్యం వహిస్తున్న విషయం తెలిసిందే. వీరి ఆధ్వర్యంలో ఉమ్మడి వరంగల్ జిల్లా అభివృద్ధి పథంలో పయనిస్తుందని ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.



బడిబాట కార్యక్రమంలో ప్రసంగిస్తున్న మంత్రి సీతక్క

## అంగన్వాడి టీచర్లకు వేసవి సెలవులు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే : మంత్రి సీతక్క

**బడిబాట కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి సీతక్క**

వరంగల్ జూన్ 13,( ప్రభాత ఉదయం బ్యూరో): రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించబడుతున్న అంగన్వాడి పాఠశాలలో పనిచేస్తున్న అంగన్వాడి టీచర్లకు వేసవి సెలవులు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే అని మంత్రి సీతక్క అన్నారు. శుక్రవారం మహబూబాద్ జిల్లా కొత్తగూడ మండల కేంద్రంలోని ప్రాథమికోన్నత పాఠశాల, అంగన్వాడి కేంద్రాల్లో నిర్వహించిన బడిబాటలో మంత్రి పాల్గొన్నారు .ఈ సందర్భంగా విద్యార్థులకు స్కూల్ యూనిఫామ్స్, పుస్తకాలు పంపిణీ చేశారు. అంగన్వాడి కేంద్రానికి మొట్టమొదటిసారిగా వస్తున్న పిల్లలకు మంత్రి అక్షరాభ్యాసం చేయించారు .ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ అధికారులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## ఉచితంగా ఇందిరమ్మ ఇళ్లకు ఇసుక పంపిణీ: మంత్రి సీతక్క

వరంగల్ జూన్ 13, ( ప్రభాత ఉదయం బ్యూరో): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఉచితంగా ఇసుక అందించనున్నట్లు పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క తెలిపారు. మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండల కేంద్రం రైతు వేదిక ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. కొత్తగూడా ,గంగారం మండలాలకు సంబంధించిన ఇందిరమ్మ ఇళ్ల కాపీలను కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ తో కలిసి మంత్రి పంపిణీ చేశారు . అర్హులైన అందరికీ ఇల్లు మంజూరయ్యే విధంగా చూస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## హనుమకొండ జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన స్నేహ శబరీష్



వరంగల్ జూన్ 13, (ప్రభాత ఉదయం బ్యూరో): హనుమకొండ జిల్లా నూతన కలెక్టర్ గా స్నేహ శబరీష్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. నూతన కలెక్టర్ కు జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి జిల్లా రెవెన్యూ అధికారి వై వి గణేష్ జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శ్రీను జెడ్పిసిఓ విద్యాలత ఇతర శాఖల జిల్లా అధికారులు తాసిల్దారులు కలెక్టరేట్ ఉద్యోగులు పూల మొక్కలు పుష్పగుచ్చాలను అందించి శుభాకాంక్షలు తెలిపారు.



మల్కాజ్గిరి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలోఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మోడల్ రేంజర్ ఈ బైక్ ను లాంచింగ్ చేశారు. ప్రభాత ఉదయం, మల్కాజిగిరి



## నియోజకవర్గ ప్రజలకు నిరంతరం సేవలు అందిస్తా:

### ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి

ఉప్పల్, జూన్ 13(ప్రభాత ఉదయం) ప్రజలకు సేవలు అందించటానికి నిరంతరం అందుబాటులో ఉంటానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి శుక్రవారం చర్లపల్లి కాలనీలో అభివృద్ధి పనులు చేపట్టటానికి వచ్చిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డికి స్థానిక ప్రజలు తిలకం దిద్ది మంగళహారతులతో ఆత్మీయ స్వాగతం పలికారు .చర్లపల్లి చర్లపల్లి కాలనీలలో కోట్లాది రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న బాక్స్ డ్రైన్, థీం పార్క్, యు జి డి, రోడ్లు తదితర అభివృద్ధి పనుల పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. అభివృద్ధి పనులు నాణ్యత ప్రమాణాలతో త్వరితగతిన పూర్తి అయ్యేలా చర్యలు చేపట్టాలని కుషాయిగూడ వి.ఎన్.రెడ్డి నగర్, శ్రీ సాయి కృష్ణ ఎంక్లేవ్, శివ సాయి నగర్, న్యూ వాసవి నగర్, వైష్ణవి ఎంక్లేవ్ సోనియా గాంధీనగర్ డీసీ కాలనీల వెల్ఫేర్ అసోసియేషన్ ల ఆధ్వర్యంలో కుటుంబాల విజ్ఞప్తి చేశారు.అధ్వానంగా మారిన నాగార్జున నగర్ రోడ్ నెంబర్ 1 బిటి రోడ్డును నిర్మించాలని, శివ సాయి నగర్ ఫేస్ 2 కుటుంబాలకు నీటి బిల్లులు మూడు రెట్లు అధికంగా వస్తున్నాయని దీంతో నెల నెల నీటి బిల్లులు చెల్లించడానికి ఇబ్బందులు పడుతున్నామని పలు కుటుంబాలు, మహిళలు ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి దృష్టికిత తీసుకువచ్చారు.



ఎమ్మెల్యే లక్ష్మారెడ్డికి వినతి పత్రం అందజేస్తున్న ప్రజలు

## ఆషాడ మాస బోనాలకు ప్రత్యేక నిధులు మంజూరు చేయాలి

మల్కాజిగిరి, జూన్ 13(ప్రభాత ఉదయం) తెలంగాణ ప్రజలు భక్తశబ్దలతో జరుపుకునే ఆషాడ మాస బోనాల ఉత్సవాలకు ప్రత్యేక నిధులు మంజూరు చేసి ఆలయాలు ఆధునికరించడానికి కృషి చేస్తానని మల్కాజిగిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. శుక్రవారం మల్కాజ్గిరి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మల్కాజ్గిరి నియోజకవర్గ ఆలయ కమిటీల సభ్యులు ఆషాడమాసం బోనాలకు ప్రత్యేక నిధులు ఇప్పించాలని వినతి పత్రాలను అందజేశారు. అందుకు ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సానుకూలంగా స్పందించి సంబంధిత అధికారులకు తెలియజేసి నిధులు మంజూరు అయ్యేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బద్దం పరశురామ్ రెడ్డి, జేఏసీ వెంకన్న, శ్రీనివాస్ రెడ్డి, ఫరీద్, జెకె సాయి గౌడ్, బాలకృష్ణ, శంకర్, శ్రీనివాస్, గణేష్, వినీత్, తదితరులు పాల్గొన్నారు.

## కూరగాయల మార్కెట్‌కు నిధులు మంజూరు చేయాలి

కుషాయిగూడ, జూన్ 13(ప్రభాత ఉదయం) కుషాయిగూడ కూరగాయల మార్కెట్ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని జోనల్ కమిషనర్ ని పరమేశ్వర రెడ్డి ,బొంతు శ్రీదేవి లు కోరారు. మార్కెట్ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుమూల పరమేశ్వర్ రెడ్డి ,చర్లపల్లి కార్పొరేటర్ బొంతు శ్రీదేవి కోరారు. శుక్రవారం సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో పరమేశ్వర్ రెడ్డి నేతృత్వంలో లింగోజిగూడ, చర్లపల్లి, కాప్రా, ఉప్పల్ కార్పొరేటర్లు ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి ,బొంతు శ్రీదేవి, స్వర్ణరాజు శివమణి, రజిత పరమేశ్వర్ రెడ్డి తదితరులు ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ నీ కలిసి వినతిపత్రం అందజేశారు. కాప్రా సర్కిల్ లోని కుషాయిగూడ కూరగాయల మార్కెట్లో పైకప్పు మరమ్మత్తు పెయింటింగ్ సిమెంట్ రోడ్డు పనులకు నిధులు కేటాయించాలని కోరారు మార్కెట్లో వ్యాపారం చేసే వ్యాపారులు నుంచి నాకు అనేక వినతి పత్రాలు వచ్చాయని తెలిపారు పైకప్పు పాడైంది వర్షాకాలంలో నీరు కారుతుంది, మార్కెట్ నిర్మించినప్పుడు వేసిన పెయింట్ కూడ పాడయింది అదే విధంగా మార్కెట్ లోని లోని రోడ్లు మరమ్మత్తు చేయకపోవడం వల్ల వ్యాపారులకు కొనుగోలుదారులకు అసౌకర్యంగా ఉందని కమిషనర్ కి విజ్ఞప్తి చేశారు. వెంటనే నిధులు మంజూరు చేసి పనులను పూర్తి చేయాలని ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి తో పాటు కార్పొరేటర్లు విజ్ఞప్తి చేశారు.



జోనల్ కమిషనర్ కు వినతి పత్రం అందజేస్తున్న కుషాయిగూడ నాయకులు

## అర్హులైన ప్రతి పేదవాడికి గృహవసతి కల్పించటమే
# ప్రభుత్వ లక్ష్యం: ఎమ్మెల్యే జిఎంఆర్



ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్స్ లబ్ధిదారులకు అందజేస్తున్నల్బ్ధిదారులు జిఎంఆర్



కుట్టు మిషన్లు అందుకున్న లబ్ధిదారులు

కొత్తకోట, జూన్ 13(ప్రభాత ఉదయం) కాంగ్రెస్ హయాంలోని పేదలకు న్యాయం జరుగుతుందని దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే జిఎంఆర్ అన్నారు. శుక్రవారం కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలోని బి పి ఆర్ గార్డెన్స్ లో కొత్తకోట మున్సిపాలిటీ , మండలంకు చెందిన వివిధ గ్రామాల ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి పంపిణీ చేశారు.అనంతరం ఎమ్మెల్యే జియంఆర్ మాట్లాడుతూ...పేదల సొంతింటి కలను సాకారం చేయడమే ఇందిరమ్మ ఇండ్ల లక్ష్యమని అన్నారు, గత బిఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పేరుతో మోసం చేసిందన్నారు, గత ప్రభుత్వ పదేళ్ల పాలనలో కొత్తకోట పట్టణంలో ఒక డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇవ్వలేదన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట మేరకు ఈ సంవత్సరం నియోజకవర్గానికి 3500 ఇండ్లను మంజూరు చేసిందని, ఈ ఇండ్ల నిర్మాణాలు పూర్తయిన వెంటనే అదనంగా 1000 ఇండ్లు మంజూరు అవుతాయని పేర్కొన్నారు, ఇల్లు రాలేదని ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, విడతల వారీగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని తెలియజేశారు.మొదటి విడతలో ఇల్లు మంజూరైన వారు తక్షణమే తమ ఇండ్ల నిర్మాణాలు చేపట్టి పూర్తి చేసుకోవాలన్నారు. నిర్మాణ దశలను బట్టి సకాలంలో బిల్లులు వచ్చేలా చూస్తానని హామీ ఇచ్చారు.తదనంతరం కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు చెక్ లను పంపిణీ చేశారు అదేవిధంగా ఇందిరమ్మ మైనారిటీ మహిళా శక్తి పథకం కింద మంజూరైన కుట్టు మిషన్లు ఎమ్మెల్యే జిఎంఆర్ లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పల్లెపాగు ప్రశాంత్, మాజీ జెడ్పిటిసి డాక్టర్ పి జె బాబు, మార్కెట్ కమిటీ మాజీ కమిటీ డైరెక్టర్ మూలమల్ల వెంకటేశ్వర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ప్రొసీడింగ్స్ అందుకున్న లబ్ధిదారులు

## భూ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించడమే భూభారతి లక్ష్యం: ఎమ్మెల్యే జిఎంఆర్



పత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే జిఎంఆర్

కొత్తకోట, జూన్ 13(ప్రభాత ఉదయం) గత పది ఏళ్లుగా ఏలిన టిఆర్ఎస్ ప్రభుత్వం లో రైతుల పడిన భూ సమస్యల ను పరిష్కరించడమే భూభారతి చట్టం ప్రధాన ఉద్దేశమని దేవరకద్ర నియోజకవర్గం శాసనసభ్యులు గవినోళ్ల మధుసూదన్ రెడ్డి శుక్రవారం కొత్తకోట మండలం మిరాస్ పల్లి గ్రామంలో నిర్వహించిన భూభారతి గ్రామ రెవెన్యూ సదస్సులో ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జియంఆర్ మాట్లాడుతూ..భూ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించాలనే ఉద్దేశంతోనే రాష్ట్ర ప్రభుత్వం భూభారతి చట్టాన్ని తీసుకువచ్చిందని అన్నారు.భూ సమస్య ఏదైనా ఉంటే గ్రామంలోకి వచ్చిన అధికారులకు దరఖాస్తు చేసుకోవాలని.. రెవెన్యూ సదస్సులో మీరు ఇచ్చిన దరఖాస్తులను పరిశీలించి, సమస్యను అధికారులు పరిష్కరిస్తారన్నారు.అనంతరం గ్రామంలో వడ్డెర, యాదవ సంఘాల కమ్యూనిటీ హాల్స్ పెండింగ్ పెండింగ్ పనులకు, కుర్వ సంఘం కమ్యూనిటీ హాల్ కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు , ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారురాలు తెలుగు బాలమ్మ ఇంటి నిర్మాణానికి నిర్వహించిన భూమి పూజ కార్యక్రమంలో పాల్గొని, తదనంతరం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు యూనిఫామ్స్ పాఠ్యపుస్తకాలను ఎమ్మెల్యే జియంఆర్ పంపిణీ చేశారు.



ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే జిఎంఆర్

## పైప్‌లైన్ మరమ్మతుల పనులను పరిశీలించిన జలమండలి ఎండీ అశోక్ రెడ్డి

**ఆక్రమణ నిర్మాణాల తొలగింపు సమయంలో ధ్వంసమైన పైప్ లైన్ యుద్ధ ప్రాతిపదికన పనులు చేపట్టిన అధికారులు.. నీటి సరఫరాను పునరుద్ధరణ..**

ఖైరతాబాద్, జూన్ 13(ప్రభాత ఉదయం) చింతల్ బస్తీ వద్ద ధ్వంసం అయిన 300 ఎంఎం దయా మెయిన్ పైప్ లైన్ అత్యవసర మరమ్మతుల పనులను జలమండలి ఎండీ అశోక్ రెడ్డి శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేసి, అక్కడ జరుగుతున్న పనుల పురోగతిని అధికారులతో చర్చించారు. స్థానికులకు నీటిసరఫరా ఇబ్బంది తలెత్తకుండా వెంటనే మరమ్మతులు పనులు పూర్తిచేసి సరఫరాను పునరుద్ధరణ చేయాలని సూచించారు. అలాగే కొత్తగా నిర్మించిన పైప్ లైన్ కు బలోపేతం చేయడానికి సరైన ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. గురువారం సాయంత్రం హైడ్రా నాలా ఆక్రమణ తొలగింపు సమయంలో బంజారా హిల్స్ సంప్ ఔట్‌లెట్ నుండి మసాబ్ ట్యాంక్, ఏసీ గార్డ్స్ కు మంచినీటిని సరాఫరా చేసే 300 ఎంఎం దయా పైప్‌లైన్ దెబ్బతింది. వెంటనే స్పందించిన జలమండలి అధికారులు.. యుద్ధ ప్రాతిపదికన మరమ్మతు పనులు చేపట్టి.. ఈ రోజు సాయంత్రం 2 గంటల వరకు వేగంగా పూర్తి చేశారు. తర్వాత నీటి సరఫరాను పునరుద్ధరించారు. దీంతో.. ఏసీ గార్డ్స్, చింతల్ బస్తీ, మసాబ్ ట్యాంక్ పరిధిలోని అన్ని ప్రాంతాలకు నీటి సరఫరా యథావిధిగా జరుగుతోంది. అంతకు ముందు ప్రభావిత ప్రాంతాల ప్రజలకు ఇబ్బంది లేకుండా ఉచిత ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేసారు



నాలా పనులు పరిశీలిస్తున్న జలమండలి ఎండి అశోక్ రెడ్డి

## పేదలకు వైద్య వసతులు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం: ఎమ్మెల్యే జిఎంఆర్



కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలో 30 పడకల ఆసుపత్రి భవన నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే జిఎంఆర్

కొత్తకోట, జూన్ 13(ప్రభాత ఉదయం) ప్రభుత్వం పేదలకు వైద్య శాలల్లో పూర్తిస్థాయి మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేస్తే కార్పొరేట్ వైద్యం అందించాలని యోజనతో ముందుకు వెళుతుందని దేవరకద్ర నియోజకవర్గం శాసనసభ్యులు గవినోళ్ల మధుసూదన్ రెడ్డి అన్నారు. శుక్రవారం కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలో 5 కోట్ల 75 లక్షలతో 30 పడకల ఆసుపత్రి నిర్మాణానికి పనులకు జి. మధుసూదన్ రెడ్డి శ్రీకారం చుట్టారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ... గత బిఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లు అధికారంలో ఉండి కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలో ప్రజల అవసరాలకు తగ్గ ఆసుపత్రిని నిర్మించలేక పోయిందని, ఎన్నికల తరుణంలో హడావుడిగా హాస్పిటల్ నిర్మాణ భూమి పూజ పేరుతో హంగామా చేశారని ఆయన ఆరోపించారు.కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలో గతంలో కాంగ్రెస్ పార్టీ నెలకొల్పిన ఆరుపడకల ఆసుపత్రిలోనే ఇప్పటికీ ప్రజలకు వైద్య సేవలు అందుతున్నాయని, నేడు 30 పడకల ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేసుకున్నామని, ఆనతి కాలంలోనే హాస్పటల్ నిర్మాణాన్ని పూర్తి చేయించి, ప్రజలకు అందుబాటులోకి తెస్తామన్నారు.

## విమాన ప్రమాదంలో మృతి చెందిన వారికి నివాళులు

రాజేంద్రనగర్, జూన్ 13(ప్రభాత ఉదయం) అహ్మదాబాద్ లో విమాన ప్రమాదంలో మృతి చెందిన వారికి బిజెపి నాయకులు నివాళు లర్పించారు. శుక్రవారం అత్తాపూర్ డివిజన్ పరిధిలోని హైదర్గూడ చౌరస్తాలో రెండు రోజుల క్రితం అహ్మదాబాద్ లో జరిగిన విమానం సంఘటన మృతులకు సంఘీభావంగా ఆ త్తాపూర్ డివిజన్ తరపు నుంచి నివాళులు అర్పించారు. డివిజన్ అధ్యక్షులు సుల్గే వెంకటేష్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి పార్లమెంట్ కన్వీనర్ మల్లారెడ్డి విచ్చేశారు. ఆయన మాట్లాడుతూ ... ఇలాంటి దుర్ఘటనలు జరగడం చాలా దురదృష్టకరమన్నారు. ప్రమాదంలో 265 మంది చనిపోవడం బాధాకరం వారికి వారి కుటుంబ సభ్యులకు మా ప్రగాఢ సానుభూతి తెలియజేశామన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా సెక్రెటరీ కొమురయ్య , అత్తాపూర్ డివిజన్ మాజీ అధ్యక్షులు విజయ్ కుమార్, పార్టీ నాయకులు కిరణ్ చారి ,నల్లింగ్ రమేష్ ,జి రాజు, కొత్త సోల్కర్ రెడ్డి, పి వెంకట్ రెడ్డి, ఎస్ వాసు ,శశికాంత్ శర్మ ,ఉమా సతీష్, శ్రీను ,విజయ్ స్వామి, సాయి యాదవ్ ,శేఖర్ రెడ్డి, రాము, బిస భరత్ , వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



విమాన దుర్ఘటనలో మృతి చెందిన వారికి నివాళులర్పిస్తున్న బిజెపి నాయకులు

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: MEKALA DAMODAR REDDY. “RNI. Title- Code: TELTEL12231.** Cell:9391089608